ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
23.9.2025
సంపుటి : 22
సంచిక : 05
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి



అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు
20లక్షల మంది వస్తారని అంచనా
హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

➢ 2వ పేజిలో..

### కెనెడాలో ఖలిస్తానీ
## ఉగ్రవాది అరెస్ట్
**పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు**



**న్యూఢిల్లీ, (నినాదం):**ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒక డైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ➢ 2వ పేజిలో..

### బంగారం ధరలు
## మరింత ప్రియం
వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు



**న్యూఢిల్లీ, (నినాదం):**బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు ➢ 2వ పేజిలో..

### జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో
# గేమ్ ఛేంజర్

*జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు.*

- మేడిన్ ఇండియా మరింత బలోపేతం
- స్వదేశీ వస్తువులనే వినియోగించాలి
- జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు




**అమరావతి, (నినాదం):** సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందు కెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధాన మంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, ➢ 2వ పేజిలో..

### జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు
## ఎదురుదెబ్బ
**ఇడి కేసు కొట్టేయాలన్న పిటిషన్ తిరస్కరణ**


2

### పేదలంటే జగన్‌కు
## ఎందుకో కక్ష
**అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు**




**అమరావతి, (నినాదం):** ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసన సభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని 2

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై
## ప్రాథమిక నివేదిక
**పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ, (నినాదం):**అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకర మని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు ➢ 2వ పేజిలో..



### పరకామణి చోరీపై త్వరలో
## సిట్ విచారణ

- చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జ్‌షీట్
- అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్
- ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం

**అమరావతి, (నినాదం):** పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో ➢ 2వ పేజిలో..



### ప్రభుత్వ పాఠశాలల
## అభివృద్ధికి కృషి

- స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి
- శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి, (నినాదం):** ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రబుతవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిం దబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ➢ 2వ పేజిలో..



## వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్



- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన

**హైదరాబాద్, (నినాదం):**వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ➢ 2వ పేజిలో..

### 25న డిఎస్సీ విజేతలకు
## నియామక పత్రాలు
డిప్యూటి సిఎం పవన్‌ను ఆహ్వానించిన లోకేశ్


2

## జిఎస్టీ సంస్కరణలు పేదలకు మేలు
### రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం:** జీఎస్టీ సంస్కరణలు పేద మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని రాజమహేంద్రవరం ➢ 2వ పేజిలో..



## నగరంలో మరోమారు కుంభవృష్టి



- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

**హైదరాబాద్, (నినాదం):** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ➢ 2వ పేజిలో..

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం
**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ - హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**



**హైదరాబాద్, (నినాదం):** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా కమిషనర్ రంగ నాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలి పారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు వివరించారు. గాజుల రామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ఉన్నాయి. ➢ 2వ పేజిలో..

### ట్రంప్ నిర్ణయంతో టెక్
## కంపెనీలకు భారం
**ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి ఉంటుంది**


2

## జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, (నినాదం):**మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కుఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న రూ.215 కోట్ల ఈడీ కేసును కొట్టివేయాలంటూ సుప్రీం కోర్టులో ఆమె పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సోమవారం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదీ నేపథ్యం... ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ప్రధాన నిందితుడిగా ఉన్న రూ.200 కోట్ల దోపిడీ కేసులో జాక్వెలిన్‌ను ఈడీ నిందితురాలిగా పరిగణించిన సంగతి తెలిసిందే. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినప్పటికీ అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. దాదాపు రూ.200కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ నుంచి జాక్వెలిన్ ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు వార్తలు వచ్చాయి. అత్యంత ఖరీదైన డిజైనర్ బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రాల చెవిపోగులు, బ్రాస్‌లెట్, మినీ కూపర్.. ఇలా దాదాపు రూ.10కోట్ల విలువైన కానుకలను జాక్వెలిన్, ఆమె కుటుంబసభ్యులకు సుకేశ్ ఇచ్చినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించింది.

## కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

ఎస్ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు.ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించుకుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ డోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

## పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. 'థాంక్స్ మోదీ' స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కు లు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

### 25న డిఎస్సీ విజేతలకు
## నియామక పత్రాలు

**అమరావతి, (నినాదం):**డిఎస్సీ విజేతలకు నియాక పత్రాలు అందించే కార్యాక్రమానికి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మా ట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.

### వీధి వ్యాపారుల కోసం
## ప్రత్యేక వెండింగ్ జోన్స్

సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీలొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

**జడ్చర్ల:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ జాతీయ రహదారిపై రాజాపూర్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. డ్రైవర్ నిద్రమత్తులో జారుకోవడంతో కారు డివైడర్ ను ఢీకొని అనంతరం మరో కారుపై ఎగిరిపడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. మృతులు వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్రటె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు.

అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతిం చాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది. న్యాయపర మైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నా రు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయ టకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుం దని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటుందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని..

వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.

# ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

**న్యూఢిల్లీ:** అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చుని అంచా వేస్తున్నారు. వీటి ఫీజు ను భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమా దం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్-టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తుల కు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొ నేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు- అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయి లో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్లుగా అంచనాలు ఉన్నాయి.

ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని

చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.



### హెచ్‌సియులో ఏబీవీపీ-ఎస్ఎల్‌విడి
# విజయోత్సవం

<u>హైదరాబాద్:</u> హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ ఎన్నికల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) (ఎస్ఎల్‌వీడి) ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం (ఏబీవీపీ) (ఎస్ఎల్‌వీడి) ఆధ్వర్యంలో యూనివర్సిటీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధ్యక్షులు పి. శివ, ఉపాధ్యక్షులు దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి శృతి, సంయుక్త కార్యదర్శి సౌరబ్ శుక్ల, క్రీడా కార్యదర్శి జ్వాలా ప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శి వీనస్, ఐసీసీ జీఎస్ క్యాష్ సాయి ప్రణతి, రీసెర్చ్ జీఎస్ క్యాష్ గాయత్రి, ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత
### నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

రాయ్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఎన్ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ది చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద నిర్మించ నున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

### ఇంద్రకీలాద్రిపై
## శరన్నవరాత్రి సందడి

**విజయవాడ, (నినాదం):** ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో దర్శనమిచ్చారు. ఏపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారా యణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశే ఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ... తెలుగు ప్రజలం దరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గ మ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు చేశాం.. ఆ సమ యంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చి నా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం. వైద్య సి బ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సు ల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్స రాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురా రోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.

## బంగారం ధరలు మరింత ప్రియం

రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## నగరంలో మరోమారు కుంభవృష్టి

బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

### జిఎస్టీ సంస్కరణలు
## పేదలకు మేలు: పురందేశ్వరి

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక దేవీచౌక్‌లో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- చెప్పారు. దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనందదాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి, ప్రజలకు మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- ఆమె తెలిపారు.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరీ-కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి-400093.
**డిమాండ్ నోటీసు**
భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేదీ: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ...
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
ప్రదేశం: తెలంగాణ, తేది: 23.09.2025 సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


# మైనర్ ప్రసవం... ఆపై శిశు అమ్మకానికి యత్నం

## కంటిని కాపాడాల్సిన కనురెప్పలే కాటేసిన వైనమిది..



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 22(నినాదం):** కంటికి కాపాడాల్సిన కనురెప్పలే కాటేసిన వైనమిది.కంచే చేను మేసిన చందంగా కాపాడాల్సిన వరుసకు బాబాయ్ అన్న కూతురుపై అఘాయిత్యానికి పాల్పడి మైనర్ బాలిక గర్భం దాల్చి..ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించిన సంఘటన మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మానవత్వాన్ని మరిచి పసికందును అమ్మకానికి పెట్టిన అమానవీయ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగులోకి వచ్చింది.. ఆసుపత్రిలోని ఓ నర్సు సహాయంతో శిషువుని అక్రమంగా విక్రయించడానికి ప్రయత్నించగా, సమాచారం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టారు. గర్భం దాల్చడానికి కారణమైన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ యువకుడు కూడా అదే తండకు చెందిన వ్యక్తి, విషయం అందరికీ తెలిసేసరికి యువకుడు పరారీలో ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.

# బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

## కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట (నినాదం):** జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో బతుకమ్మ హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు మరియు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా పెయింటింగ్, షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ నిర్వహించి బహుమతులను అందజేయాలనీ, అన్ని ముఖ్య ప్రదేశాలలో సౌండ్ సిస్టం ద్వారా బతుకమ్మ పాటలను ప్లే చేయాలని, మహిళా రచయితలచే బతుకమ్మ ఉత్సవాల పై కథనాలు ప్రచురించాలని, అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, గ్రామీణ క్రీడలను నిర్వహించాలని, మహిళలచే 5కే రన్, టు కే నిర్వహించాలని, కలెక్టరేట్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రో సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏవో



**మహాదేవపూర్ సెప్టెంబర్ 22,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆగ్రో సేవా కేంద్రం 2 ను వ్యవసాయ శాఖ ఏవో సుప్రజ్యోతి సోమవారం తనిఖీ చేశారు. ఆదివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న యూరియాను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిగా పోలీసుల సమాచారం మేరకు స్పందించిన వ్యవసాయ శాఖ ఏవో ఆ షాపులో తనిఖీలు నిర్వహించారు. కాగా ముగ్గురు రైతులకు సంబంధించి ఆరు బస్తాల యూరియా ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్నారని విచారణలో తేలిందని వెంటనే పంచుల సమక్షంలో షాపు యజమానికి షో కాజు నోటీసులు జారీ చేసి షాప్ లైసెన్సును రద్దు చేయాలని ఉన్నతాధికారులకు పంపినట్లు ఆమె వివరించారు. ఆమె వెంట ఏ ఈ ఓ ధర్మేంద్ర తోపాటు పలువురు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్...


## ఇద్దరు మావో అగ్రనేతల మృతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో సోమవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు కీలక అగ్ర నేతలు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ - మహారాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్ పూర్ జిల్లా అబూజ్ మడ్ రీజియన్ లో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి చెందారు. వీరిలో తెలంగాణాలోని సిరిసిల్ల జిల్లాకు చెందిన కడారి సత్యనారాయణరెడ్డి అలియస్ కోసా, సిద్దిపేట జిల్లాకు చెందిన కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ ఉన్నట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ లో మృతి చెందిన ఇద్దరు అగ్రనేతలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు ఇంకా దృవీకరించలేదు.

# టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్‌లో టివిఆర్ విద్యాసంస్థలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అపురూపకాలని టి విఆర్ మాడల్ హైస్కూల్లో, ఎస్ ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ లలో టి విఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో రంగురంగుల పూలను సమకూర్చి, బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మలను ఒక్కచోట ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తూ ఆటలు ఆడి పాటలు పాడుతూ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కొరస్పాండెంట్ టి అరుణ కుమారి హాజరై శోభాయ మయంగా నిర్వహించిన బతుకమ్మ పండుగను తిలకించి ఆనందించారు. విద్యార్థినిలు తయారుచేసిన తీరొక్క పువ్వులతో అత్యంత అందంగా తయారుచేసిన బతుకమ్మలకు, ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు నాలుగు ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం గా బతుకమ్మ జాతరను నిర్వహించారు. విద్యార్థిని లు, ఉపాధ్యాయురాళ్లు ఇంద్రధనస్సు వలె రంగురంగుల,సాంప్రదాయపు పట్టు వస్త్రాలు ధరించి కోలాటం వేస్తూ అలరించారు. వివిధ రకాల బతుకమ్మను తయారుచేసి తీసుకువచ్చారు. అమ్మవారి ముఖారవింద అలంకరణతో కలిగిన బతుకమ్మ, ఎంగిలి బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తలుచుకొని ఆడి పాడి ఆనందించారు. ఈ ఉత్సవాలలో విద్యార్థుల తల్లులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ ఆడి ఆనందించారు. టి వి ఆర్ విద్యాసంస్థల్లో సాంప్రదాయ పండుగలను అంగరంగ వైభవంగా జరపడం హర్షనీయమని విద్యార్థులు తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.


**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వము గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రా., వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరేగావ్ (ఈస్ట్), ముంబై, మహారాష్ట్ర- 400063
**స్వాధీనతా నోటీసు**
(సెక్షన్ 13(4) & సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడుతూ అనుబంధము-4 ప్రకారం)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) (SARFAESI చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకపై ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు తేది: 12 జూన్, 2025న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు కెజివెన్ సౌండ్ అండ్ నైస్ డిజిటల్స్ దాని ప్రొప్రైటర్ మొహమ్మద్ బషీర్ ఉద్దీన్ తండ్రి లేట్ మొహమ్మద్ షర్ఫ్ ఉద్దీన్ మరియు సహ-రుణగ్రహీతలు 1. మొహమ్మద్ బషీర్ ఉద్దీన్ తండ్రి లేట్ మొహమ్మద్ షర్ఫ్ ఉద్దీన్ ... రూ. 27,56,308.49 ... GS018EEL1848462 ...
తేది: 17 సెప్టెంబర్, 2025 ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ (ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున) (అధీకృత అధికారి)



**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరీ-కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి-400093. ఫోన్ నెం.: 022-68194000/022-66211000.
**డిమాండ్ నోటీసు**
...
తేది: 23.09.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరీ-కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000
**డిమాండ్ నోటీసు**
...
కావున ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదీలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
తేది: 23.09.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్-362266.
బ్రాంచ్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్), ముంబయి-400063, మహారాష్ట్ర.
**స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ యొక్క తేది: 24.03.2025 నాటి ఉత్తర్వులు అనుసరించి రికార్డు అయిన ప్రకారం 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం సందర్భంగా తనఖా ఆస్తులకు సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ కు బదిలీచేసి ఈ క్రింద షెడ్యూల్ ఎలో తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి SARFAESI చర్యలను చేపట్టినారు.
...
రుణ ఖాతా నెం. ABHYDSTS000000832254, ABHYDSTS000000636877 ... 11.07.2025 & 08.07.2025 నాటికి రూ. 93,42,174.73 ... మున్సిపల్ ఇంటి నెం. 19-1-430/1 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి మరియు లేన్, ఉత్తరం: పొరుగువారి ఇంటి నెం. 19-1-430. ... 20.09.2025 (లాంఛనప్రాయ స్వాధీనత)
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేది: 23.09.2025 ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
1. శ్రీ దొంతుల రమాకాంత్ ....రుణగ్రహీత, 2. శ్రీ దొంతుల సంధ్యారాణి ...సహ-రుణగ్రహీత ... AP/KRM/VMLD/A000000048. 22-09-2025. రూ. 22,79,706/- 05-06-2024 & రూ. 16,65,254/- 20-09-2025
... AP/KRM/JGTL/A000000266. 22-09-2025. రూ. 11,57,584/- 02-05-2024 & రూ. 9,50,628/- 20-09-2025
ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్, జిల్లా పరిషత్ జగిత్యాల, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి అధికార పరిధి క్రింద, జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మం॥, చెర్ల కొండాపూర్ గ్రా॥ వద్ద 102.39 చ॥గ॥లు దానికి సమానమైన 85.60 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 575.28 చ॥అ॥లు గల ఆర్.సి.సి. ఇంటి నెం. 14-84/2 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సున్నపు అశోక్ ఇల్లు, ఉత్తరం: సున్నపు హరీష్ ఇల్లు, దక్షిణం: రోడ్డు.
ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
ప్రదేశం: కరీంనగర్, తేది: 23-09-2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
IKF Home Finance
ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081
**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద
సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు) సారాంశం దిగువ పేర్కొనబడినవి.
రుణ ఖాతా నెం.(లు).: LNSRP03022-230005789 ... 18.09.2025 & 18.09.2025 నాటికి రూ. 13,65,288/- ... రూ. 12,45,000/-
రుణ ఖాతా నెం.(లు).: LNNZB03423-240010871 ... 18.09.2025 & 18.09.2025 నాటికి రూ. 9,43,852/- ... రూ. 8,50,000/-
రుణ ఖాతా నెం.(లు).: LNKRM02723-240007866 ... 18.09.2025 & 18.09.2025 నాటికి రూ. 32,17,869/- ... రూ. 29,90,000/-
... సెక్యూర్డ్ ఆస్తి(లు) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ ... లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
... ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)లను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(లు) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో తీసుకోవచ్చును.
ప్రదేశం: నల్గొండ, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేది: 12.09.2025 ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున


# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్22 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ పండగ సంబరాలు ఘనంగా ప్రారంభం. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ, తెలంగాణ ఆచార సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు సోమవారం శామీర్పేట కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మలకు కొబ్బరికాయలు కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి లు బతుకమ్మ ఆడారు. అలాగే జిల్లా స్థాయి మహిళా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది బతుకమ్మ ఆడారు. అందంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మను మధ్యలో మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పండగను జరుపుకొన్నారు. సాంస్కృతిక సారథులు పాడిన బతుకమ్మ పాటలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్కేటింగ్‌లో ఎస్ఎఫ్ఎస్ విద్యార్థి ప్రతిభ



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం): ఇటీవల ఖమ్మం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ సిక్స్ పోటీలో బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో ఎల్.కె.జి చదివే విద్యార్థి కె.సుశ్రీత్ రెడ్డి అత్యంత ప్రతిభ కనబరిచి 500,1000 మీటర్లవిభాగాల్లో సిల్వర్, బ్రాంచ్ పథకాలను సాధించి నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సోమ వారం స్కూల్లో స్టూడెంట్ మాస్టర్ కె.సుశ్రీత్ రెడ్డిని కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు వినోద్ రెడ్డి, లక్ష్మి, స్కూల్ ఇంచార్జ్ రోశయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఊరు వెళ్తున్నారా సమాచారం ఇవ్వండి
## ఎస్సై సాయికిశోర్ రెడ్డి...



దమ్మపేట, సెప్టెంబర్ 21(నినాదం): దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్లకు, బంధువులు ఇళ్లకు వెళ్లేవారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని ఎస్సై సాయికిశోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం ఇచ్చిన ఇళ్ల వద్ద పాయింట్ బుక్కులు ఓపెన్ చేసి నిఘా ఏర్పాటు చేయడం జరుగు తుందని, దీని ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఈ క్రమంలో మండల ప్రజల సహకరించాలని ఆయన కోరారు. అలాగే దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాలు ఏర్పాటు చేస్తే వాటికి తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు.

## అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా బాధ్యతలు స్వీకరించిన రామానుజం



ఖమ్మం, సెప్టెంబర్ 22(నినాదం): ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా బి.రామానుజం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

### మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర
## సమస్యలను పరిష్కరించండి
### పీవైఎల్-పీవోయు డిమాండ్



ఖమ్మం, సెప్టెంబర్ 22(నినాదం): మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి సమస్యల పరిష్కరించాలని ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్టను భర్తీ చేసి, పేషెంట్లకు అనుకూలంగా హాస్పటల్ వార్డుల గదులను పెంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌వి రాకేష్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు గోకినపల్లి లలితలు డిమాండ్ చేశారు. సోమవారం పివైఎల్, పిఓడబ్ల్యు సంఘాల బృందం రఘునాథపాలెం మండలం మంచుకొండ పిహెచ్‌సిలో సర్వేచేసి డాక్టర్ బాలక్ష్ణతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌సికి రోజు 80 నుంచి 120 మంది వివిధ ఆరోగ్య సమస్యలతో రోగులు వస్తున్నారు. వాళ్లకు అనుగుణంగా సరిపడా హాస్పిటల్ వార్డుల గదులను పెంచాలని వారు కోరారు, గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులేషన్ పోస్టను భర్తీ చేయాలని, ఇతర వైద్య సిబ్బంది ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలానే పిహెచ్‌సి చుట్టూ ప్రహరీ గోడ, గేటును తక్షణమే నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ సర్వేలో పిఓడబ్ల్యుపివైఎల్ సంఘాల జిల్లా సహాయ కార్యదర్శులు పి శోభ, ప్ర భరత్ డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జారె





దమ్మపేట, సెప్టెంబర్ 22(నినాదం): అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం చంద్రుగొండ మండలం పర్యటనకు వెళ్తున్న క్రమంలో సీతాయిగూడెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ మహిళ తీవ్రంగా గాయపడిన ఆమెను గమనించిన ఆయన వెంటనే స్పందించి తన సొంత వాహనంలో చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం హాస్పిటల్ కు దగ్గరుండి అంబులెన్సు లో పంపించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కంటే విలువైనది ఏదీ లేదన్నారు. ఎవరైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు వెంటనే అండగా నిలవడం మనందరి కర్తవ్యమని తెలిపారు.

## వాహనాల వేలం ద్వారా రూ. 2 లక్షల ఆదాయం



కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (నినాదం) : కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారిణి గాయత్రి ఆధ్వ ర్యంలో సోమవారం బహిరంగ వేలం పాటలు నిర్వహించగా 16 వాహనాల ద్వారా రూ. 2,21,000 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలి పారు. ఈవేలం పాట ద్వారా వచ్చిన ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, సిబ్బంది జంగయ్య, నార్యా, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

### సాయి మందిర్ ప్రారంభోత్సవానికి
## సీఎంకు ఆహ్వానం



కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (నినాదం) : కల్వకుర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయి మందిర్ అక్టోబర్ నెల 11 వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.సోమవారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి మందిర్ కమిటీ సభ్యులు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ విషయంపై సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, సాయి మందిర్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# లాభసాటి దిశగా రైతులు అడుగులు వేయాలి: మంత్రి తుమ్మల







### గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు
### రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తుమ్మల

ఖమ్మ ప్రతినిధి, సెప్టెంబర్ 22:(నినాదం): లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు అడుగులు వేయాలని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండాలో సోమవారం మంత్రి 2.15 కోట్లతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగుచేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి రూ.50 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు.

వేసవికాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటా నని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు.గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉం టున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వను న్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్‌కు అవకాశాలు పరిశీలిం చాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఏ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొదన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు,విద్యుత్ శాఖ డిఇ రామారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22: (నినాదం): బతుకమ్మ పండుగ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్‌లో సోమవారం రెండోరోజు ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్యాలయ ఉద్యోగులు వివిధ సంక్షేమ శాఖల ప్రతినిధులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు నిర్వహించగా మహిళా ఉద్యోగులు బతుకమ్మలను పేర్చి, పాడుతూ, నృత్యం చేసి తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబించే విధంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా వైభవంగా వేడుకలు జరిపారు. ఈ వేడుకలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సీఓ అరుణకుమారి, బీసీస్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఇతర అధికారులు, పెద్దఎత్తున ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి వేడుకలు.



ఖమ్మం, సెప్టెంబర్ 22(నినాదం): శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలోఖమ్మం 21వ డివిజన్ పార్శీబంధం బస్తీలో కనకదుర్గమ్మ నవరాత్రి వేడుకలలో మొదటిరోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వం రావు పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగాప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన అమ్మవారిని ప్రార్థించడం జరిందీ.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కమిటీ మెంబర్లు పిల్లలమర్రి వెంకట్, మంద సరేష్, మారం క్రాంతి, పెండెం వెంకటరమణ, ఉదారపు వీరబద్ర, వంగా సతీష్, ఇమిడి పాపారావు, తల్లారి శేఖర్, బాలు, నాగేశ్వరరావు, ఏనుగుల వెంకటేశ్వర్లు, రజిత, శ్యామలమ్మ, లక్ష్మీ, మహేశ్వరి, ధనలక్ష్మి, ప్రమీల, శాంతి, రేణుక, స్వాతి, నవత, శాంతి, విజయ, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్ట్... నాలుగు బైక్‌లు స్వాధీనం



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం) : నిజామాబాద్ నగరంలోని దేవి రోడ్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేస్తుం డగా ఇద్దరు వ్యక్తులు దొంగిలించిన బైక్ పై వెళ్తూ పోలీస్ లను చూసి పారిపోవాడానికి ప్రయత్నించగా వారిని పట్టుకున్నట్టు నగర ఒకటవ టౌన్ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలిపారు. పట్టుకున్న వారిని నిర్మల్ జిల్లా బైంసా లోని ఓవైసీ నగర్‌కు చెందిన హనువాతే భీం, హను వాతే సుభాష్‌లుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం నాగారం 50 క్వార్టర్స్‌లో ఉంటు మద్యంకు బానిసలుగా మారి, జల్సాల కోసం బైక్ దొంగతనాలు చేస్తున్నట్టు ఒప్పుకున్నారు. సిరికోండ మండలం వర్జన్ తాండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ భూక్య విఠల్ ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని అర్టిసి బస్ స్టాండ్ వద్ద తన బైక్ ను పార్కింగ్ చేసి వెళ్లగా చోరికి గురైందని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు ధర్యప్తులో భాగంగా విచారణ జరుపుతుండగా అ బైక్ ను చోరి చేసిన భీమ్, సుభాష్‌లు పట్టుబడ్డారని వారు ఇద్దరు భైంసా, నందిపేట్, బాల్కొండ ప్రాంతాల్లో కూడా బైక్ దొంగతనాలు చేసినట్టు వెల్లడించారు. వారి వద్ద నుండి 4 బైక్‌లు స్వాధీనం చేసుకుని,వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.


## ఇరిగేషన్ భూమిలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం): ఆర్మూర్‌లోని కొటార్మూర్‌లో ఇరిగేషన్ భూమిలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలని కోరుతూ ఆర్మూర్ ఇరిగేషన్ ఈఈకి పూజ నరేందర్, అగ్గు క్రాంతిలో వినతిపత్రం అం దజేశారు.అనంతరంవారు మాట్లాడుతూ శ్రీలక్ష్మీ నర్సిం హా ఇన్‌ఫ్రా సంస్థవారు బఫర్‌జోన్‌లో ఉన్న ఇరిగేషన్ భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్న తప్పుడు సమాచా రంతో ఎంఓసీ కూడా తీసుకున్నారని తెలిసిందన్నారు. అపార్ట్ మెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఎన్ వోసీని కూడా రద్దు చేసి ఇరిగేషన్ భూమిలో కడుతున్న అపార్ట్ మెంట్ పై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ భూమిని కాపాడాలని కోరారు.

# వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు
### ధాన్యలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం





కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (నినాదం) : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గం టల నుంచి సుప్రభాతం, అభిషేకాలు, వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వంహించారు.మొదటి రోజు అమ్మ వారు భక్తులకు ధాన్య లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులచే పల్లకి సేవ, దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం, పెద్ద మంగళ హారతి, అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసారిదేవి శరన్న వరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేకపూజలు, సాం స్కృతిక కార్య క్రమలు నిర్వహించడం జరుగు తుంది అని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్, డి నితిన్, కోశాధికార్లు సంబు తరుణ్, పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అను బంధ సంఘాలసభ్యులు, మహిళలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియాతోపాటు మంత్ర పుష్పం,తీర్థప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం చైర్మన్ రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ అధ్య క్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు. మొదటిరోజు కల్వకుర్తి పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీసంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

### రైతులకు ఉచితంగా బోర్ మ్మోటర్ రిమోట్ యంత్రాల పంపిణ
#### జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్



కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (నినాదం) : కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో రైతులకు ఉచితంగా బోర్ మోటర్ ఆన్ - అఫ్ చేసే అగ్రి రిమోట్ యంత్రాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహిత శివ కుమార్ మాట్లాడుతూ రైతులు నిత్యం పంటలకు నీరు అందించే సమయంలో స్టార్టర్ బాక్స్ దగ్గరికి వెళ్లి కరెంటు షాక్, పాము కాటులకు గురై మృతి చెందుతున్నారు. ఈ అగ్రి రిమోట్ యంత్రాల బిగించుకోవడం వలన 2 కి.మీ వరకు రిమోట్ సహాయంతో మోటర్ ఆన్ ఆఫ్ చేసుకోవొచ్చని, దీని వలన రైతు ప్రాణ నష్టాన్ని తగ్గించొచ్చని తెలిపారు. యువత రైతుల కొసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కల్వకుర్తి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ అసిస్టెంట్ ప్రణిత, సేవా బృందం సభ్యులు హరీష్, రైతులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధిపై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే



కల్వకుర్తి, సెప్టెంబర్ 22 (నినాదం) : కల్వకుర్తి పట్టణాని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని సోమవారం హైదరాబాద్ లోని సీఎం నివాసంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సీఎంకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

అనంతరం కల్వకుర్తి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించామన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పట్టణ అభివృద్ధికి సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### శరన్నవరాత్రి ఉత్సవాలను
## ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 22:(నినాదం): మండలంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామం లో మహిళలు ఉయ్యాల పాటలతో మారు మోగాయి. రంగురంగుల పూలను పేర్చి రాగయుక్తమైన పాటలకు లయబద్ధంగా తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు ఈసందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లా డుతూ పండుగ అంటే అందరికీ ముం దుగా గుర్తు వచ్చేది పూలు. ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు. అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి.అందులో తంగేడు పువ్వు, గునుగు పువ్వు, సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు. అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది. ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా, చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారుఅమ్మవారికి నైవేద్యంగాపిత్రు పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ బతుకమ్మ రోజున గౌరీదేవికి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యంలో నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరి కొకరు ఇచ్చి పుచ్చుకుంటారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జు నరావు. బానోతు శ్రీను. భూక్య నాగేంద్రబాబు. తురక రవి. డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్. బానోతు అచ్చమ్మ. గౌడుగురమేష్. బి వీర నాగులు బానోతు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### దొడ్డి కొమురయ్యనగర్‌లో
## కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి
### సిపిఎం పార్టీ నగర కార్యదర్శి సుజాత



నిజామాబాద్‌ప్రతినిధి,సెప్టెంబర్ 22 (నినాదం):దొడ్డి కొమురయ్య నగర్‌లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నగర కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సిపిఎంపార్టీ నగరకార్యదర్శి సుజాత మాట్లాడుతూ ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు మం జురయ్యాయని అనిచెప్పి ప్రజల్ని మభ్యపెడుతున్నా రన్నారు. దొడ్డి కొము రయ్య నగర్ వాసులకు పట్టాలు ఇంటి టాక్స్‌లు లేవు మరి ఇందిరమ్మ ఇళ్లు ఎలా మంజూరు అయ్యాయో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా అక్కడే ఉం టున్న గల్లీలీడర్లు పట్టా లెప్పిస్తాం ఇంటిపన్ను ఇప్పిస్తామని ఆధార్‌కార్డులు ఫోటోలు తీసుకొని డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొంది న్నారు.ప్రభుత్వ అధికారులు ప్రజలకు నేరుగా ఇవ్వాలని గతంలో మధ్యవర్తుల్ని పెట్టి ఇంటిటాక్స్‌ల పేరు మీద పట్టాల పేరు మీద డబ్బులు వసూలుచేసి దొంగ పట్టాలుదొంగ టాక్స్‌లు చేయిం చడం వల్ల ఇప్పుడు ప్రజలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. మళ్ళీ అలాంటి పొరపాట్లు జరగక జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వమే పట్టాలు కానీ పన్నులు ప్రభుత్వమే నేరుగా ఇవ్వాలన్నారు. ప్రజలకు ఇంటి పట్టాలు పన్నులు ఇచ్చేం తవరకు సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వ ర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమం లో దొడ్డి కొమురయ్యనగర్‌శాఖ సభ్యులు యశోద, సంగీత, పంచపూల, రజియా, దీక్షిత, స్థానికులు అనసూయ, సురేఖ, మాజిత, సత్యమ్మ, ఆసియా తదితరులు పాల్గొన్నారు.


# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**మేడిన్ ఇండియా మరింత బలోపేతం**

**స్వదేశీ వస్తువులనే వినియోగించాలి**

**జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం**

**అసెంబ్లీలో వెల్లడిరచిన సిఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి,సెప్టెంబర్ 22(నినాదం):** జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు .గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడిరచారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ధి ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హవిరీ’అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో విరీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. వీరిడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడిరచి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

**పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు**

**పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు**

**అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్**



**అమరావతి,సెప్టెంబర్22(నినాదం):** పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సవిరీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు-చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సవిరీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బలిగ నాగరాజు తండ్రి డి.బ్రహ్మయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి బలిగ రాజకుమారి భర్త బలిగ నాగరాజు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం డి.నెం.1-111, చండలూరు ప్రకాశం జిల్లా-523167. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000030. | 17-05-2025 Rs.6,13,379/- | 20.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం, ఇంకొల్లు ఎస్.డి. చందలూరు గ్రామ పంచాయతీ ఏరియా, చందలూరు గ్రామం, ఎస్.నెం. 865, వార్డ్ నెం:1, తూర్పు వైపు డోర్ నెం:144. ఆస్తి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: బలిగ కోటేశ్వర రావు యొక్క ఎసిసి ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల్లో 96.8 చ.గ.లు లేదా 81 చ.మీ.ల స్థలం, అందులో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి భవనం ఉంది. | | |
| 2 | 1. శ్రీ చింతల వెంకటయ్య తండ్రి సి.ఏసు (రుణగ్రహీత), 2. శ్రీమతి చింతల కుమారి భర్త చింతల వెంకటయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం డి.నెం.1-52, కలవకూరు(గ్రా), అద్దంకి (మం), ప్రకాశం జిల్లా-523201. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000161. | 17-05-2025 Rs.7,03,281/- | 20.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, అద్దంకి ఎస్.ఆర్, అద్దంకి మండలం, కలవకూరు గ్రామ పంచాయతీ ఏరియా, కలవకూరు గ్రామం, ఎస్.నెం. 471/1, సమానమైన డోర్ నెం. 1-88, అసెస్‌మెంట్ నెం. 331, ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. స్థలం సరిహద్దులు: తూర్పు: జంగ్రాజుపల్లి బుజమ్మ, పశ్చిమం: సురభి జక్రయ్య, ఉత్తరం: చింతల వెంకటరావు మిగిలిన స్థలం, దక్షిణం: సిమెంట్ రోడ్డు. ఈ సరిహద్దుల్లో 193.6 చ.గ.ల విస్తీర్ణంము, అందులో అన్ని ఫిక్చర్లు మరియు అనుభోగ హక్కులతో 360 చ.అ.ల ఆర్‌సిసి. | | |
| 3 | 1. శ్రీ మట్టా యానాది తండ్రి ఎం. బైరాగి (రుణగ్రహీత), 2. శ్రీ మట్టా లక్ష్మి రవీంద్ర తండ్రి ఎం.యానాది (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం డి.నెం.37/2, వాసేపల్లిపాడు (గ్రా), ప్రకాశం జిల్లా-523272. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000328. | 17-05-2025 Rs.8,81,265/- | 18.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్.ఆర్., టంగుటూరు మండలం, వాసేపల్లిపాడు గ్రామ పంచాయతీ, వాసేపల్లిపాడు గ్రామం, సర్వే నెం: 37/2, డోర్ నెం: 4-16. ఆస్తి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: మట్ట బైరాగి స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు దక్షిణం: శివరాజు వెంకటేశ్వర రావు, నీలి సిద్ధయ్య యొక్క రాకపోకల కొరకు ప్యాసేజ్. ఈ సరిహద్దులలో 1296 చ.అ.లు లేదా 18 గదిలు లేదా 144 చ.గ.లు లేదా 120.384 చ.మీ.ల స్థలం అన్ని పాసేజ్ మరియు అనుభోగ హక్కులతో. | | |
| 4 | 1. శ్రీమతి సందిపాగు లతా భర్త ఎస్. చిన ఖాజా (రుణగ్రహీత), 2. శ్రీ సందిపాగు చిన ఖాజా తండ్రి పెద మసలయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం డి.నెం.5-128, కోనంకి, ప్రకాశం జిల్లా-523260. రుణ ఖాతా నెం.లు AP/ONG/ONGL/A000000199. | 17-05-2025 Rs.8,70,951/- | 20.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి, మార్టూరు ఎస్.డి, మార్టూరు మండలం, కోనంకి గ్రామ పంచాయతీ ఏరియా, కోనంకి గ్రామం, సర్వే నెం: 103/1, డోర్ నెం: 5-128 దగ్గర ఉన్న ఆస్తి యావత్తు. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సందిపోగు కోటేశ్వర రావు స్థలం, పశ్చిమం: తాళ్లూరి కోటేశ్వర రావు స్థలం, ఉత్తరం: ప్రభుత్వ బజార్, దక్షిణం: కొర్రపాటి వెంకటేశ్వర్లు భూమి. ఈ సరిహద్దుల్లో 120 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల అన్ని ప్యాసేజ్ మరియు అనుభోగ హక్కులతో. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 23-09-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి



**విజయవాడ,సెప్టెంబర్22(నినాదం):** ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు- చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు-లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

**-స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి**

**-శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి**

**అమరావతి,సెప్టెంబర్22(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రభు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి ’నో అడ్మిషన్’ బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ’మన బడి-మన భవిష్యత్తు’ కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి ’నో అడ్మిషన్’ బోర్డులు పెట్టాలనేదే తన లక్షియం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

## పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

**అసెంబ్లీలో బిజెపి సభ్యుడు విష్ణుకుమార్ రాజు**

**అమరావతి,సెప్టెంబర్22(నినాదం):** ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ’థాంక్యూ మోదీ’ నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ’థాంక్స్ మోదీ’ స్టిక్కర్ టీ-షర్ట్స్ ధరించి సభకు వచ్చారు. జీఎస్టీ సంస్కరణలపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. భాజపా నేతలతో కలిసి ఎమ్మెల్సీలు జకియా ఖానమ్, పోతుల సునీత జీఎస్టీ కండువాలతో హాజరయ్యారు.

## దేశానికి ఈరోజు శుభదినం

**జిఎస్టీ తగ్గింపులపై బిజెపి నేతలు**

**అమరావతి,సెప్టెంబర్ 22(నినాదం):** ఈ రోజు భారతదేశానికి శుభదినమని మంత్రి సత్యాకుమార్, బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల తరఫున ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చి నాలుగు స్లాబులను రెండు స్లాబులకు ప్రధాని తీసుకువచ్చారని తెలిపారు. దేశంలోని ప్రతీ వర్గానికి మేలు చేసేలా ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. అనేక వస్తువులను 12 శాతం, 18శాతం నుంచి 5శాతానికి తెచ్చారన్నారు. ప్రాణాధార ఔషధాలను సున్నా శాతం జీఎస్టీకి తెచ్చారని తెలిపారు. ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్‌కు కూడా తెలుగు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. హెల్త్ ఇన్సూరెన్స్‌లపై ఉన్న జీఎస్టీని 18నుంచి 0 శాతానికి తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ స్లాబుల మార్పులతో దసరా ముందుగా వచ్చిందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని అన్నారు. శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు జీఎస్టీ స్లాబ్‌లను కుదించడంపై చేసిన తీర్మానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మరోవైపు.. థాంక్యూ మోదీ నినాదంతో బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రం ఉన్న టీ- షర్ట్లు ధరించి వచ్చారు బీజేపీ సభ్యులు. జీఎస్టీపై మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేస్తు ఉన్న టీషర్ట్స్‌తో అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

## సామాన్య భక్తులకు దర్శన భాగ్యం

**-క్యార్ కోడ్ ద్వారా సమస్యలు ఆరా**

**-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

**విజయవాడ,సెప్టెంబర్22(నినాదం):** భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటు-చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు- వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు.

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

**హైదరాబాద్,సెప్టెంబర్22(నినాదం):** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అంవదించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

**చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జీషీట్**

**అంతా అనుమానంగా ఉందన్న మంత్రి లోకేశ్**

**ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం**



**అమరావతి,సెప్టెంబర్ 22(నినాదం):** పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే ఛార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళు_న్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్లు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత -టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.

## 25న డిఎస్సీ విజేతలకు నియామక పత్రాలు

**డిప్యూటి సిఎం పవన్‌ను ఆహ్వానించిన లోకేశ్**

**అమరావతి,సెప్టెంబర్ 22(నినాదం):** డిఎస్సీ విజేతలకు నియాక పత్రాలు అందించే కార్యాక్రమానికి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు- సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీ-చర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.


## జిఎస్టీ సంస్కరణలు పేదలకు మేలు: పురందేశ్వరి

**రాజమహేంద్రవరం,సెప్టెంబర్ 22(నినాదం):** జీఎస్టీ సంస్కరణలు పేద మధ్య తరగతి ప్రజలకు ఒక వరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. స్థానిక దేవీచౌక్‌లో శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి 92వ దేవీ నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- చెప్పారు. దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమైన వేళ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలు తీసుకు రావడం ఆనంద దాయకమన్నారు. శరన్నవరాత్రుల సమయంలో జీఎస్టీ తగ్గించి, ప్రజలకు మంచి చేసిన ప్రధాని మోదీ నిండు నూరేళ్లు అయోరారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు- ఆమె తెలిపారు.

# అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

**ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి: బాబు**

**విశాఖపట్టణం,సెప్టెంబర్ 22(నినాదం):** సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు- చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే.



ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ- నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

**తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(నినాదం):** ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రింకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# తెలంగాణ పూల జాతర!

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచులందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్



నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది.

బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవించిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మీ స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు.

ఎడిటోరియల్

# తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు




### ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ.నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి.

# సైకో పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్

### సెప్టెంబర్ 23... ఫ్రాయిడ్ వర్ధంతి



ఆధునిక విజ్ఞానమనే మహా భవనానికి మూల స్తంభాలలో ఒకరు సిగ్మండ్ ఫ్రాయిడ్. వైద్య శాస్త్రానికి, వైద్య శాస్త్రజ్ఞులకు, మానసిక శాస్త్రజ్ఞులకు, మానసి క శాస్త్రాధ్యాపకులకు, తాత్వికు లకు విజ్ఞాన ప్రదాత. జగమం తా సెక్స్ మయంగా చూసిన ఫ్రాయిడ్ ఒక శతాబ్దం పాటు ప్రపంచంలో ఎన్నో రంగాల్ని ప్రభావితం చేశాడు. ఐన్ స్టీన్, మార్క్స్, డార్విన్ కోవలో ఫ్రాయిడ్ ను చేర్చిన సందర్భా లు లేకపోలేదు. తన సుదీర్ఘ జీవితంలో అనేక వ్యతిరేక పరిస్థితుల్ని, కష్టాల్ని, దారిద్ర్యా న్ని, వాటివల్ల కలిగే నైరాశ్యాన్నీ ఎదుర్కొన్నా, తన అన్వేషణను మాత్రం దీక్షగా కొనసాగించి, మనకు మానసిక విశ్లేషణా పద్ధతి (%ంాంఎష్ట్రశీ౼ాఖుశ్రీఎంఱం%) స్వప్నాల అర్ధాల ఆవిష్కరణ లాంటి విషయాలను అందించి న మహా మనీషి ఫ్రాయిడ్. ఎన్నో విజ్ఞాన గ్రంథాల, ఇతర వ్యాసాల, పరిశోధనల ఆధారం గా రచించలే కాక, విశేషంగా పర్యటిస్తూ, ఉపన్యాసాలు ఇస్తూ, చర్చా సదస్సులలో పాల్గొంటూ మానవ జాతికి జాగృతం చేసే చైతన్య వంతమైన జీవితం గడిపాడు. వైద్య శాస్త్రానికి, ప్రత్యేకించి మానసిక విశ్లేషణా పద్ధతికి ఆద్యుడయిన సిగ్మండ్ ఫ్రాయిడ్ జీవితం మానసిక వైద్యులకు మార్గ దర్శకం. మనిషి మనస్సు లో 'అ చేతనం' (అన్ కాన్షియస్ నెస్) అనేది ఉంటుంది. అది మన ప్రవర్తనను మనకు తెలియ కుండానే ప్రభావితం చేస్తుంది' అన్న ఫ్రాయిడ్ విశ్లేషణ.. మనస్తత్వ విశ్లేషణలో తారక మంత్రమైంది. సిగ్మండ్ ఫ్రాయిడ్ 1856, మే 6న జెకొస్లోవేకియాలోని ఫ్రీబెర్గ్‌లో జన్మించాడు. 1860లో వారి కుటుంబ మంతా వియన్నాకు తరలి పోయింది. పేదరికం లోనూ కష్టపడి చదివి గ్రీస్, లాటిన్, గణితం, ప్రకృతి శాస్త్రా లు, చరిత్రలను ఒంట పట్టించు కున్న ఫ్రాయిడ్.. 1873లో వియన్నా విశ్వ విద్యాలయంలో వైద్య శాస్త్రంలో చేరాడు. నాటికి అదే వైద్య శాస్త్రంలో ప్రపంచ రాజధాని. వియన్నా యూనివర్సిటీలో 1881లో ఫ్రాయిడ్ మెడిసిన్ డిగ్రీ పుచ్చు కున్నాడు. వియన్నా జనరల్ ఆస్పత్రిలోనే పనిచేశాడు. తరువాత 1883 నుంచీ నరాలపై దృష్టి పెట్టి అధ్యయ నం చేస్తూ నిపుణుడుగా తేలాడు. పారిస్ లో అప్పటికే జీమార్టిన్ చార్కొట్ సుప్రసిద్ధ దుగా వున్నాడు. ఫ్రాయిడ్ 1885లో చార్కొట్ వద్ద అధ్యయనం చేశాడు. (1885-1886) తరువాత మెదడుపై ప్రత్యేక పరిశీలన మొదలు పెట్టి, రచనకు పూను కున్నాడు. ఫ్రాయిడ్ యిష్ట పడిందీ, అసలు చికిత్సగా నమ్మిందీ మనో విశ్లేషణ (సైకో ఎనాలసిస్). దీనివల్ల ఆయన పేరు, ప్రపంచ ఖ్యాతి వచ్చా యి. కొత్తపేర్లు ప్రచారంలోకి తేవడంలో, ఉపమానాలు వాడడంలో, గ్రీక్ రోమన్ గాథల నుండి ఉదాహరణల స్వీకరించ డంలో ఫ్రాయిడ్ దిట్ట. 30వ యేట నరాల జబ్బులను కుదిర్చే డాక్టర్ గా జీవితాన్ని ఆరంభించిన ఫ్రాయిడ్ అనువా దాలు, పుస్తక సమీక్షలు చేసేవాడు. విద్యుత్ చికిత్స, హిప్నాసిస్ (మోహనిద్ర) చికిత్సలు క్రమంగా విరమించి, కొత్త సిద్ధాంతంతో, సరికొత్త పదజాలంతో ఫ్రాయిడ్ తన ప్రాక్టీసు అవతారాన్నే మార్చేశాడు. ఆయనను ప్రపంచం గుర్తించింది. నరాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఫ్రాయిడ్ తన తొలి రచన 1891లో వెలువరించాడు. నరాల విషయంలో అది గొప్ప గ్రంథంగా పేరొందింది. 1883లో నరాల పరిశీలన ఆరంభించిన ఫ్రాయిడ్ 1897 వరకూ అందులో నిమగ్నుడయ్యాడు. ఫ్రాయిడ్ కొత్తగా వైద్యం ప్రాక్టీసు చేస్తున్న రోజులలో ఎలక్ట్రో థెరపీ వుండేది. "స్టడీస్ ఇన్ హిస్టీరియా" అనే రచనలో ఫ్రాయిడ్ "ఎలక్ట్రో థెరపీ" గురించి ప్రస్తావించాడు. ఫ్రాయిడ్ సెక్స్ సిద్ధాంతాలు ప్రపంచాన్ని బాగా ఆకర్షిం చాయి. గనేరియా, సిఫిలిస్ వంటి లక్షణాలు దృష్టిలో పెట్టుకొని ఫ్రాయిడ్ తన సెక్స్ సిద్ధాంతంలో వివరణ యిచ్చాడు. క్రమేణా "సైకో ఎనాలసిస్", అనే ఫ్రాయిడ్ సిద్ధాంతం పుంజుకున్నది. హిస్టీరియా, కలలు, కోర్కెల్ని అణచు కోవడం, చిన్న తనంలో సెక్స్, అచేతనం అనేవాటిని ఫ్రాయిడ్ ప్రచారంలోకి తెచ్చాడు. ఇరవ య్యో శతాబ్దం ఆరంభంలోనే ఫ్రాయిడ్ తన సిద్ధాంత రచనలు లోకానికి చాటాడు. దీని ఆచరణకు ఉపక్రమించిన వారు సైకో ఎనాలసిస్ ను ఒక ఉద్యమంగా స్వీకరించారు. ఎదురు చెప్పడానికి భయ పడ్డారు. ఫ్రాయిడ్ పలుకుబడి అలా వుండేది. మానసిక రుగ్మతులకు సరైన చికిత్స చేయడానికి దోహద పడే క్లినికల్ న్యూరాలజీకి సంబంధించి చాలా రకాల అధ్యయనం చేసిన ఫ్రాయిడ్.. న్యూరాలజీ, మెదడు పని చేసే విధానం గురించి అనేక పరిశోధక పత్రాలు ప్రచురిం చారు. "సైకో అనాలసిస్" అన్న పదం వాడిందీ, ఆ అంశం ఒక సబ్జెక్టుగా అభివృద్ధి చేసిందీ ఫ్రాయిడ్. సైకో అనాలసిస్‌ను ఫ్రాయిడ్ ఒక థెరపీగా ప్రతిపాదిస్తూ వ్యాసాలు రాశాడు. నరాల జబ్బుకు లైంగిక సంబంధమైన మూలం వున్నద ని, సెక్స్ కారణాలుగా జబ్బులు వస్తాయని అనేక ఉపమానాలు, కథలు, గ్రీకు గాథలు ఉదహరించి, విస్తారంగా వివరించాడు. "సైకో ఎనాల సిస్". అంటే "మనో విశ్లేషణ" ప్రపంచ ఉద్యమంగా వ్యాపించి, సంఘాలు వెలిశాయి. రోగిని మాట్లాడనిచ్చి, అతని పదాల లో అర్థాన్ని గూఢార్థాన్ని సంకేతాలను విప్పి చెప్పడం "సైకో ఎనాలసిస్ చికిత్స". ఈ విద్యలో ఫ్రాయిడ్ ఆరితేరిన వాడు. హిస్టీరియా అంటే ఏమిటి, అణచివేతకు అర్థం ఎలా చెప్పాలి, కలలు వాటి స్వభావం, చిన్నప్పటి సెక్స్ ప్రవృత్తి, అచేతనం బలం గురించి ఫ్రాయిడ్ చెప్పినవి ఆకర్షణీయంగా అంటుకు పోయాయి. సైకో ఎనాలసిస్ రంగంలో ఫ్రాయిడ్ సిద్ధాంతాలు ప్రచారంలో పెట్టడానికి యూంగ్ యాడ్లర్ కు తోడు, కార్ల్ అబ్రహం, విల్ హెల్మ్ స్టెకల్ వంటివారు బాగా కృషిచేశారు. ఫ్రాయిడ్ అనంతరం కారన్ హార్నే, హారీస్టాక్ సల్లివన్, ఎరిక్ ఫ్రాంలు యీ రంగంలో నిలిచి పనిచేశారు. ఫ్రాయిడ్ మూలా ధారం అవ్యక్త మనస్సు. అదే వ్యక్తుల్ని కదిలించి, నడిపించి, మాట్లాడిస్తుంది. అంటే మానవుడిని అవ్యక్త మనస్సు నిర్దేశిస్తుంది. మానవుడి ప్రవర్తన గురించి "ది సైకోపాథాలజీ ఆఫ్ ఎవ్విరిడే లైఫ్" లో ఫ్రాయిడ్ వివరించాడు. మెదడు పనితీరుపై అనేక పరిశోధనలు చేసి, ఆస్ట్రియా, జర్మనీ, ఫ్రాన్స్ లలో జీవించిన ఫ్రాయిడ్, తన చివరి రోజులలో హిట్లర్ నాజీ నియంతృత్వ ధోరణుల వల్ల ఇంగ్లాండ్ వెళ్ళి అక్కడే గడిపి కేన్సర్ తో 1939, సెప్టెంబరు 23న కన్ను మూశారు. "ది ఫ్యూచర్ ఆఫ్ ఇల్యూజన్" లో ఫ్రాయిడ్ మత విమర్శ చేశాడు. మతాన్ని ఆద్యంతాలు వ్యతిరే కించి, మతం అనేది ఒక భ్రమ అనీ, అయితే ఓదార్పు యిచ్చే విషయంగా అది పరిణ మించిందనీ ఫ్రాయిడ్ అన్నాడు. మతం నుండి బయట పడిన వారు, స్వేచ్ఛగా సంపూర్ణ జీవనం సాగించగలరని కూడా ఫ్రాయిడ్ చెప్పాడు. దీనితో మతస్తులు ఆయనపై విరుచుకు పడ్డారు. సనాతన మత నమ్మకాలు గల కుటుం బంలో పుట్టిన ఫ్రాయిడ్ తనకు నాస్తికుడుగా పేర్కొన్నాడు. కాని జీవితమంతా యూదుగానే వున్నాడు.



బాసరలో ఘనంగా

# శరన్నవరాత్రి

### వేడుకగా ఉత్సవాలు ప్రారంభం

### చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.



# అందుబాటులోకి దసరా-2025 యాప్

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతిం చారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనక దుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు- కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు- ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.

# కవితను బుజ్జగించే ప్రయత్నంలో కేసీఆర్?

### బీఆర్ఎస్ అంతర్గత పోరుకు తెర పడేనా?

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ శక్తుల మధ్య తీవ్ర పోటీ నెలకొన్న ఈ సమయంలో, బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత సంక్షోభం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంలో నెలకొన్న విభేదాలు, పార్టీ భవిష్యత్తుపై అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయి. కేటీఆర్‌కు ఉన్న ప్రాధాన్యతకు భిన్నంగా, ఎమ్మెల్సీ కవిత పార్టీలో తన స్థానంపై అసంతృప్తిగా ఉన్నారన్న వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఆమె ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నారనే సమాచారం పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

**కేసీఆర్ బుజ్జగింపు ప్రయత్నాలు?**

ఉప ఎన్నికలలో పోటీ చేసేందుకు కవిత సిద్ధమవుతున్నారని సమాచారం అందుకున్న కేసీఆర్, ఆమెను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈసారి ఎలాగైనా ఉప ఎన్నికల్లో గెలిచి తీరాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉంది. దీని కోసం మైనారిటీ వర్గానికి చెందిన అభ్యర్థికి అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కవితను పోటీ నుంచి తప్పించే బాధ్యతను కేసీఆర్ స్వయంగా తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇదే విషయాన్ని ఆమెతో మాట్లాడేందుకు ఈ రెండు మూడు రోజుల్లో పిలుపు వస్తుందని కేసీఆర్ సన్నిహితులు చెబుతున్నారు.

**హరీష్ రావుపై కవిత ఆగ్రహం**

కవిత, హరీష్ రావు మధ్య గత కొంతకాలంగా విభేదాలు ఉన్నాయని చాలామందికి తెలిసిందే. బతుకమ్మ కార్యక్రమంలో కంటతడి పెట్టిన కవిత, తమ కుటుంబంలో చిచ్చు పెట్టింది హరీష్ రావేనని ఆరోపించిన సందర్భం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కేసీఆర్ ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటే, అది హరీష్ రావుకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుందనే చర్చ జరుగుతోంది.



**రాజీనామా ఆమోదంపై వ్యూహాత్మక జాప్యం**

మరోవైపు, కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినా, అది ఇంకా ఆమోదం పొందకపోవడం వెనుక వ్యూహాత్మక అడుగులు ఉన్నట్లు తెలుస్తోంది. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే, పార్టీతో దక్కిన పదవులను వదులుకుంటానని చెప్పిన కవిత, స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా సమర్పించారు. సాధారణంగా ఇలాంటి రాజీనామాలకు తక్షణమే ఆమోదం లభిస్తుంది. కానీ, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదం ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టారు. దీనిపై గుత్తా స్పందిస్తూ, కవిత భావోద్వేగంలో ఈ నిర్ణయం తీసుకున్నారని, మరోసారి ఆలోచించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ వ్యాఖ్యలకు కవిత నుంచి ఇప్పటికీ ఎలాంటి స్పందన రాలేదు.

**జాగృతి నుంచి పోటీ చేస్తే ఓట్ల చీలిక?**

కవిత తన సంస్థ జాగృతి తరఫున ఉప ఎన్నికలలో పోటీ చేస్తే, అది బీఆర్ఎస్ ఓట్లను చీల్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందస్తుగా కవితను బుజ్జగించి పార్టీలో కొనసాగించాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఈ చర్చల ఫలితంగా ఆమె సస్పెన్షన్‌ను ఎత్తివేసే అవకాశం కూడా లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద, బీఆర్ఎస్ అంతర్గత వివాదాలు, కుటుంబ కలహాలు త్వరలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

**కుటుంబ రాజకీయాలే సమస్యకు మూలం?**

కేసీఆర్ కుటుంబంలో జరుగుతున్న ఈ గొడవలకు మూల కారణం రాజకీయ వారసత్వం గురించేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీలో కేవలం కేటీఆర్‌కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, కవితను పక్కన పెట్టడం వల్ల ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. గతంలో పార్టీలో, ప్రభుత్వంలో కీలక పదవులను ఆశించిన కవితకు నిరాశే ఎదురైందని, దీనివల్లే ఆమె పార్టీకి దూరంగా ఉంటున్నారని సమాచారం. ఒకప్పుడు పార్టీలో, ముఖ్యంగా మహిళా కార్యకర్తల్లో కవితకు ఉన్న ఆదరణ, ఇప్పుడు కేటీఆర్ ఆధిపత్యం వల్ల తగ్గుముఖం పట్టిందని, అందుకే ఆమె సొంతంగా శక్తిని కూడగట్టుకునే ప్రయత్నంలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బీఆర్ఎస్ భవిష్యత్తుపై ప్రభావం**

అధికారంలో ఉన్న పార్టీలో కుటుంబ కలహాలు బయటపడటం పార్టీ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తుందని రాజకీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం అవుతున్న తరుణంలో, బీఆర్ఎస్ పార్టీలో ఇలాంటి అంతర్గత పోరాటాలు కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని అంటున్నారు. కేసీఆర్ స్వయంగా ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలహీనపడే అవకాశం ఉంది. ఉప ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టంగా మారే అవకాశం ఉందని పలువురు అంచనా వేస్తున్నారు. అందుకే, ఈ అంతర్గత విభేదాలకు ముగింపు పలకాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

**కేటీఆర్ వ్యూహం బెడిసికొట్టిందా?**

గత కొంతకాలంగా కవితను రాజకీయంగా ఏకాకిని చేసి, పార్టీలో ఆమె ప్రాభవాన్ని తగ్గించేందుకు కేటీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ, కవిత తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా ఆమె రాజీనామా నాటకం ఆ వ్యూహాన్ని తిరగబడ్డాయి. శాసనమండలి చైర్మన్ రాజీనామాను ఆమోదించకపోవడం వెనుక కేసీఆర్, గుత్తా మధ్య జరిగిన మంతనాలు కారణమని కొందరు భావిస్తున్నారు. ఈ పరిణామాలు కేటీఆర్ పట్టును తగ్గిస్తాయా లేక ఈ గొడవ మరింత ముదురుతుందా అనేది తేలాల్సి ఉంది.

**పార్టీ కార్యకర్తలలో ఆందోళన**

పార్టీ అధినేత కుటుంబంలోనే ఇలాంటి విభేదాలు తలెత్తడం బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో అధికారాన్ని అనుభవించిన కార్యకర్తలు ఇప్పుడు తమ భవిష్యత్తుపై అభద్రతా భావంతో ఉన్నారు. పార్టీలో ఉన్నత స్థాయి నాయకుల మధ్య సఖ్యత లేకపోతే, దిగువ స్థాయి కార్యకర్తలలో గందరగోళం పెరుగుతుందని, అది పార్టీ పతనానికి దారి తీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెంక గారి
భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863



# కాలేయాన్ని కాటేసే కామెర్లు

చర్మం, కళ్లలోని తెల్లని భాగం పచ్చరంగుకు మారట మనేది కామెర్ల వ్యాధి (జాండిస్)కి అందరికీ తెలిసిన ఒక కొండ గుర్తు! రక్తంలో బైల్‌రూబిన్ అధికంగా చేరటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఇది పసుపు రంగులో ఉండే ఓ వ్యర్థ పదార్థం. ఎర్ర రక్తకణాలలోని హిమోగ్లోబిన్ తొలిగిపోయాక మిగిలిన భాగం ఇది. బైల్‌రూబిన్ పరిమాణం ఎక్కువ అయినపుడు అది చుట్టు పక్కల కణజాలాల్లోకి చేరి వాటికి పసుపు రంగు కలిగిస్తుంది. సాధారణంగా రక్తంలోని బైల్ రూబిన్‌ని కాలేయం తొలగించి వేస్తుంటుంది. అది కాలేయానికి చేరుకోగానే అక్కడ దానిపై పలు రసాయనాలు పనిచేస్తాయి. ఆ రసాయన చర్యలతో అది అన్ కాంజుగేటెడ్ బైల్‌రూబిన్ అనే పదార్థంగా తయారవుతుంది. కాలేయం దీనిని పైత్యరసంలోకి పంపిస్తుంది. ఈ జీర్ణరసం ద్వారా ఆహారంలోకి చేరిన బైల్‌రూబిన్ జీర్ణప్రక్రియ చివరివరకూ కొనసాగి చివరకు మలంతో విసర్జితం అవుతుంది. మలానికి గోధుమరంగు దీనివల్లనే ఏర్పడుతుంది. పలుకారణాలు, అలవాట్లు, వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ ప్రక్రియకు ఆటంకం ఏర్పడి కామెర్ల వ్యాధి వస్తుంది.



**కామెర్లను గుర్తించటం ఎలా?**
కామెర్ల వ్యాధిలో సర్వసాధారణంగా కనిపించేది, అత్యధికులకు తెలిసింది చర్మం, కళ్లు పచ్చగా మారటం. ఇది మొదట తల భాగంతో ప్రారంభించి క్రమంగా శరీరం అంతా వ్యాపిస్తుంది. ఈ పచ్చదనం కాకుండా మరికొన్ని లక్షణాలు కూడా ఈ వ్యాధిలో గమనించవచ్చు.

**దురదలు:** చర్మంలో బైల్ సాల్ట్స్ అధికంగా చేరటంతో శరీరం అంతటా దురదలు పెడుతుంటాయి.

**అలసట:** స్పష్టమైన కారణం లేకుండానే విపరీతమైన అలసట ఏర్పడుతుంది. బరువు తగ్గిపోతుంది.

**జ్వరం:** హఠాత్తుగా జ్వరం వస్తుంది. వాంతులు అవుతాయి.

**నొప్పి:** పొట్టలో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. మూత్రం, మలం రంగు మారుతుంది: సాధారణంగా కొద్దిపాటి పసుపు రంగుతో తేటగా ఉండే మూత్రం చిక్కగా, గోధుమ రంగులో వస్తుంది. అదే విధంగా మలం పసుపు, ఆకుపచ్చ రంగులో ఉండటం కూడా కామెర్ల వ్యాధి లక్షణాలలో ముఖ్యమైనది.

**కామెర్లకు కారణం ఏమిటి?....**
ప్రధానంగా రెండు కారణాల వల్ల జాండిస్ సోకుతుంది. వీటిలో మొదటిది శరీరంలో బైల్‌రూబిన్ అత్యధికంగా ఉత్పత్తి అవుతుండటం. రెండోది సహజంగా ఉత్పత్తి అవుతున్న బైల్‌రూబిన్‌ను కాలేయం తొలగించలేక పోవటం. ఈ రెండు సందర్భాలలోనూ బైల్‌రూబిన్ శరీర కణజాలంలో చేరి స్థిరపడుతుంది. కామెర్ల వ్యాధి సోకిన వ్యక్తి శరీర అంతర్భాగంలో కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయి.

**కాలేయం వాపు:** ఇలాంటి పరిస్థితిలో బైల్‌రూబిన్‌ను గుర్తించి తొలగించే సామర్థ్యం కాలేయానికి తగ్గుతుంది. దీంతో రక్తంలో ఆ వ్యర్థపదార్థం పరిమాణం పెరుగుతూ ఉంటుంది.

**బైల్ డక్ట్ వాపు:** పైత్యరసం నాళం వాపు జీర్ణరసం ప్రవించటానికి తద్వారా బైల్‌రూబిన్‌ను తొలగించటానికి ఆటంకంగా తయారవుతుంది. దీంతో కామెర్ల వ్యాధి ఏర్పడుతుంది.

పైత్యరసనాళంలో అడ్డంకులు: ఇది బైల్‌రూబిన్‌ను తొలగించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది.

హెమోలైటిక్ ఎనిమియా: భారీ సంఖ్యలో ఎర్రరక్తకణాలు విచ్ఛిన్నం అవుతున్నప్పుడు శరీరంలో పెద్ద మొత్తంలో బైల్‌రూబిన్ తయారవుతుంది. మలేరియా-తలసేమియా వ్యాధులు, కొన్ని ఔషధాలు ఎర్ర రక్తకణాలు భారీగా విచ్ఛిన్నం కావడానికి కారణం అవుతుంటాయి.

**గిల్బర్ట్ సిండ్రోమ్:** వంశపారంపర్యంగా ఏర్పడేఈ పరిస్థితి వల్ల పైత్యరసాన్ని విడుదల చేసే ఎంజైమ్‌ల సామర్థ్యం దెబ్బతింటుంది.

**కొలెస్టాటిస్:** కాలేయం నుంచి పైత్యరసం విడుదలకు ఆడ్డంకులు ఏర్పడతాయి. దాంతో కాంజుగేటెడ్ బైల్‌రూబిన్ విసర్జితం కావటానికి బదులు కాలేయంలోనే ఉండిపోతుంది. వయోజనుల్లో మరికొన్ని తీవ్రమైన కారణాల వల్ల కామెర్ల వ్యాధి వస్తుంది. వీటిలో కొన్ని ప్రాణాంతకమైన పరిస్థితులకు దారితీయవచ్చు కూడా. మితిమీరిన మద్యపానం (నాలుగైదేళ్లకు పైబడి), హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల చాలామంది కామెర్ల వ్యాధికి గురవుతున్నారు. హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. దీనిలో హఠాత్తుగా కామెర్ల వ్యాధి సోకి ప్రాణానికి ముప్పు ముంచుకువస్తుంది. కలుషితమైన నీళ్లు, తిండి వల్ల ఈ తీవ్రమైన హైపటైటిస్ ఎ, ఇ వైరస్‌లు శరీరంలోకి చేరే ప్రమాదం ఉంది.

**గుర్తించడం ఎలా?...**
చాలా సందర్భాలలో రోగి ఆరోగ్య చరిత్రను తెలుసుకోవటం, భౌతికంగా పరీక్షించటం, పొట్టను దగ్గరగా పరిశీలించటం ద్వారా డాక్టర్లు కామెర్ల వ్యాధిని గుర్తిస్తారు. పొట్టలో గడ్డలు ఏమైనా ఉన్నాయా, కాలేయం గట్టి పడిందా పరిశీలించి చూస్తారు. కాలేయం గట్టిగా మారటం సిరోసిస్ వ్యాధిని సూచిస్తుంది. అది రాయిలా మారటం క్యాన్సర్ లక్షణం. కామెర్ల తీవ్రతను తెలుసుకోవటానికి పలు రోగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. వీటిలో మొదటిది లివర్ ఫంక్షన్ టెస్ట్. కాలేయం సరిగా పనిచేస్తున్నదీ లేనిదీ దీనితో వెల్లడవుతుంది. రోగిలో వ్యక్తమవుతున్న లక్షణాలకు కారణాలు బయటపడని పక్షంలో బైల్‌రూబిన్ పరిమాణం, రక్తపు తాజా పరిస్థితిని అర్థం చేసుకోవటానికి బైల్‌రూబిన్ టెస్ట్, ఫుల్ బ్లడ్ కౌంట్, కంప్లీట్ బ్లడ్‌కౌంట్, హెపటైటిస్ వైరస్ పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేస్తారు. నాళాలకు అడ్డంకులు ఏర్పడటం వల్ల కామెర్ల వ్యాధి వచ్చినట్లు అనుమానిస్తే ఎం.ఆర్.ఐ. స్కాన్, అబ్డామినల్ అల్ట్రా సోనోగ్రఫీ, కాట్ స్కాన్ వంటి పరీక్షలు చేయిస్తారు. సిరోసిస్, క్యాన్సర్, ఫ్యాటీ లివర్ ఏర్పడినట్లు అనుమానం కలిగితే బయాప్సీ చేయించాల్సిందిగా వైద్యులు సూచిస్తారు.

**చికిత్సకు లొంగేదే...**
కామెర్ల చికిత్సకు ఇప్పుడు మంచి ఔషధాలు అందుబాటులోకి వచ్చాయి. చికిత్స నిర్లక్ష్యం చేస్తే.. కాలేయం దెబ్బతినే ప్రమాదం ఉంది. చికిత్సకు ముందు వ్యాధికి దారితీసిన కారణాలను గుర్తించేందుకు పరీక్షలు జరుపుతారు. తర్వాత కామెర్లను అదుపు చేయడం, నివారించడానికి చికిత్స అందిస్తారు. రక్తహీనత కారణంగా ఏర్పడిన కామెర్లను రక్తంలో ఎర్ర రక్తకణాలను అభివృద్ధి పరచటం ద్వారా అదుపుచేస్తారు. ఇందుకు ఐరన్ సప్లిమెంట్లను, ఇనుప ధాతువు అధికంగా ఉండే ఆహారం సిఫారసు చేస్తారు. హెపటైటిస్ కారణంగా వచ్చిన కామెర్లను తగ్గించటానికి యాంటి వైరల్, స్టెరాయిడ్ మందులను ఇస్తారు. నాళాలలో అడ్డంకుల కారణంగా కామెర్లు సోకితే శస్త్రచికిత్స ద్వారా ఆ ఆటంకాలను తొలగించి పరిస్థితి మెరుగుపరుస్తారు. ఏవైనా మందులు వాడి, వాటిలోని రసాయనాల వల్ల కామెర్ల వ్యాధికి గురైన పక్షంలో.. తొలుత ఆ ఔషధాలు నిలిపివేయిస్తారు. ప్రత్యామ్నాయ మందులను సిఫారసు చేసి దుష్ఫలితాలను తగ్గిస్తూ, వ్యాధికి చికిత్స అందిస్తారు. హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. హఠాత్తుగా ప్రాణాల మీదికి వస్తుంది. కాలేయం మార్పిడి మాత్రమే దీనికి నమ్మకమైన చికిత్స. సజీవులైన లేదా బ్రెయిన్ డెడ్ అయిన దాత నుంచి సేకరించిన ఆరోగ్యకర కాలేయంతో అవయవ మార్పిడి ఆపరేషన్ చేస్తారు. తర్వాత రోగి కోలుకునేలా అవసరమైన చికిత్స అందిస్తారు.

## ఎగ్ ఖీమా మసాలా

**ఏం కావాలి?...** ఉడికించిన గుడ్లు : నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి (పెద్దది), పచ్చిమిర్చి: నాలుగు, టమాట: రెండు, క్యాప్సికమ్: ఒకటి, నూనె: రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర: అర టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, అల్లం పేస్ట్: అర టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, గరం మసాలా, ధనియాల పొడి, మిరియాల పొడి: పావు టీస్పూన్ చొప్పున, కొత్తిమీర తురుము: కొద్దిగా, ఉప్పు: తగినంత, వెన్న: ఒక టేబుల్ స్పూన్, నిమ్మరసం: ఒక టీస్పూన్.

**ఎలా చెయ్యాలి?...** స్టవ్‌మీద కడాయి పెట్టి నూనె వేడయ్యాక జీలకర్ర, చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి జోడించి బాగా వేయించాలి. దోరగా వేగిన తర్వాత తరిగిన టమాట వేసి మూతపెట్టి మగ్గనివ్వాలి. క్యాప్సికమ్, కారం, అల్లం, పసుపు, గరం మసాలా, ధనియాల పొడి, మిరియాల పొడి, ఉప్పు వేసి అర కప్పు నీళ్లు పోయాలి. పాత్రపై మూతపెట్టి సన్నని మంటపై పది నిమిషాలు మగ్గించాలి. గుడ్లను ష్రెడ్డర్‌తో తురిమి వెయ్యాలి. చివరగా కొత్తిమీర తురుము, వెన్న, నిమ్మరసం వేసి బాగా కలిపితే నోరూరించే ఎగ్ ఖీమా మసాలా సిద్ధం.



## కిస్మిస్‌లను వేసి మరిగించిన
# పాలను రోజూ తాగండి

**మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో పాలు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయి. పాలలో మన శరీరా నికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటా యి. కనుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. పాలను తాగడం ఎంతో పురాతన కాలం నుంచి వస్తున్న ఆహారపు అలవాటు. పాలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మన కు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుకనే చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ పాలను తాగాలని పోషకాహార నిపుణులు, వైద్య లు చెబుతుంటారు. అయితే పాలలో చక్కెర కలపకుండా కొన్ని కిస్మిస్‌లను వేసి బాగా మరి గించి అనంతరం ఆ పాలను తాగాల్సి ఉంటుం ది. ఇలా పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగడం వల్ల ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతా యని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కిస్మిస్ పాలను తాగితే అనేక వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు.**



**రక్తహీనతకు చెక్..**
కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే ఐరన్ ను పొందవచ్చు. ఇది హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీని వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి రాత్రి పూట తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. శరీరంలో ట్రిప్టోఫాన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది నిద్రను ప్రేరేపించే హార్మోన్. కనుక రాత్రి పూట కిస్మిస్ పాలను తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. మరుసటి రోజు ఉదయం నిద్ర లేచే సరికి చురుగ్గా ఉత్సాహంగా ఉంటారు. రోజంతా శక్తిస్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు.

**మలబద్ధకం ఉండదు..**
పాలలో కిస్మిస్‌లను వేసి మరిగించి తాగితే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అందువల్ల పాలను ఇలా తాగితే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిస్మిస్‌లలోనూ అధిక మొత్తంలో క్యాల్షియం ఉంటుంది. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను పాలలో వేసి మరిగించి తాగితే పెద్ద మొత్తంలో క్యాల్షియంను పొందవచ్చు. దీంతోపాటు బోరాన్ కూడా లభిస్తుంది కనుక ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

**ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి..**
కిస్మిస్ పాలను తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతోపాటు విటమిన్లు, మినరల్స్‌ను కూడా మనం పొందవచ్చు. ఇవన్నీ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లు తగ్గిపోతాయి. కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కిస్మిస్‌లలో ఉండే ఫైబర్ మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా కిస్మిస్‌లను వేసి మరిగించిన పాలను తాగుతుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## మార్కెట్




# జీఎస్టీ సంస్కరణలు
## ఇంటి బిల్లుల్లో 13 శాతం ఆదా!

నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. ఇంటి సరకులు మొదలు వాహ నాలు, వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీ ల ప్రీమియం వరకు ధరలు తగ్గుతాయని కేంద్రం వెల్లడించింది. తదుపరి తరం జీఎస్టీతో ఇళ్లలో కిరాణా సామగ్రి, రోజు వారీ నిత్యవసరాలకు సంబంధించిన బిల్లుల్లో 13 శాతం వరకు ఆదా అవుతుందని అంచనా. అదేవిధంగా చిన్న కారు కొను క్కోవాలనుకునేవారు దాదాపు రూ.70 వేలు ఆదా చేయొచ్చని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి. జీఎస్టీ 2.0తో కిరాణా సామ గ్రి, వ్యవసాయ పరికరాలు, దుస్తులు, మందులు, ఆటోమొబైల్స్ వంటివాటిలో 375 రకాల వస్తువుల ధరలు తగ్గాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, మందుల కొనుగోళ్లపై 7-12 శాతం వరకు పొదుపు సాధ్యమవుతుంది. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీల ప్రీమియం విషయంలో 18 శాతం వరకు ఆదా చేయొచ్చు. 1800 సీసీ వరకు ట్రాక్టర్ల కొనుగోలుపై కనీసం రూ.40 వేల వరకు ఊరట లభించనుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ ట్రాక్టర్లపై గతంలో 12-18 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించింది. ద్విచక్ర వాహనాల (350 సీసీ వరకు) విషయంలో రూ.8,000, 32 అంగుళాలు పైబడిన టీవీల కొనుగోళ్లలో రూ.3,500, ఏసీల విషయంలో రూ.2,800 కనీస ఆదా చేయొచ్చు. ఆదాయపు పన్నును రూ.12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ తగ్గడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ ఏడాది కేంద్రం నుంచి డబుల్ బొనాంజా లభించినట్లయిందని ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే. వీటివల్ల ఈ ఒక్క ఏడాదే ప్రజలకు రూ.2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుందని చెప్పారు. ఈ సంస్కరణలు దేశ వృద్ధిని వేగ వంతం చేస్తాయని, వ్యాపార కార్యకలాపాలను సులభతరంగా మారుస్తాయని పేర్కొన్నారు.

# పతనమైన స్టాక్ మార్కెట్లు..!

భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ట్రంప్ కొత్త వీసా విధానం నేపథ్యంలో మార్కెట్లు పతనమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వీసా వన్ టైమ్ ఫీజును సుమారు రూ.88లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దాంతో ఐటీ దిగ్గజాల స్టాక్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 82,151.07 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ మార్కెట్లు కోలుకోలేదు. ముఖ్యంగా ఐటీ షేర్లు భారీగా పతన మయ్యాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, కోఫోర్జ్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. ఇంట్రాడేలో 82,583.16 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,997.29 పాయింట్ల వరకు పతనమైంది. చివరకు 466.26 పాయింట్లు పతనమై.. 82,159.97 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 124.70 పాయింట్లు తగ్గి 25,202.35 వద్ద ముగిసింది. దాదాపు 1,715 షేర్లు లాభపడగా.. 2,467 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం పడిపోయాయి. ఐటీ ఇండెక్స్ 2.7 శాతం, ఫార్మా 1.2 శాతం పతనం కాగా.. పవర్ ఇండెక్స్ 1.6 శాతం, చమురు, గ్యాస్ ఇండెక్స్ 0.4 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన షేర్లలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, సిప్లా ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ట్రంప్ పాలసీ విధానంతో అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బీ వీసా విధానం కీలకం. భారతీయ ఐటీ కంపెనీలకు యూఎస్ చాలా కీలకం.



ఈ కంపెనీలు తమ ఆదాయంలో ఎక్కువ భాగం యూఎస్ మార్కెట్ నుంచే వస్తుంది. కంపెనీలు తమ ఉద్యోగులను యూఎస్ మార్కెట్‌లో ఆన్ సైట్‌లో చేసేందుకు పంపుతుంటాయి. దీనికి హెచ్1బీ వీసాలు అవసరం. ట్రంప్ ఈ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలే ఈ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. అయితే, కొత్త హెచ్1బీ దరఖాస్తుదారులకు మాత్రమే కొత్త ఫీజు వర్తిస్తుందని.. ఇప్పటికే ఉన్న వీసాదా రులకు కాదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. యూఎస్‌లోకి తిరిగి ప్రవేశించేందుకు అదనపు ఫీజులు ఉండ వని.. ఇది ఐటీ కంపెనీలకు నష్టాలను పరి మితం చేస్తుంది. కానీ కంపెనీలు ఈ భారాన్ని క్లయిం ట్లకు బదిలీ చేయగలవా? అనేది అనిశ్చితి ఉన్నది. అయితే, శుక్రవారం భారత మార్కెట్లు ముగిసిన వెంటనే ట్రంప్ కొత్త వీసా విధానాన్ని ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే ఐటీ స్టాక్ భారీగా పతనమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఊహించినట్లుగానే ఐటీ స్టాక్స్ భారీగా పడిపోయాయి.

## ఇమిగ్రేషన్ శాఖ స్పష్టత
# ఇవ్వడంతో.. తగ్గిన ఆందోళన : నాస్‌కామ్

హెచ్1బీ వీసాల ఫీజును పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనతో ఏర్పడిన గందరగోళాన్ని ఇమిగ్రేషన్ శాఖ వివరణ కొంత తీర్చిందని నాస్‌కామ్ (నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్) ప్రకటించింది. ఈమేరకు సోమవారం ఓ ప్రకటన జారీ చేసింది. యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ దీనిపై ఎఫ్ఏక్యూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ వివరణతో ప్రస్తుత వీసా దారులపై ట్రంప్ ప్రకటన ప్రభావం ఉండబోదని తేలిందని నాస్‌కామ్ పేర్కొంది. దీనికితోడు భవిష్యత్తులో కొత్తగా దరఖాస్తు చేసుకొనే వాటికి కూడా వన్‌టైమ్ ఫీజుగా స్పష్టమైందని పేర్కొంది. 2026 నుంచి ఈ వీసా ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో.. ఈ లోపే కంపెనీలు స్థానికులకు శిక్షణ ఇచ్చి సిద్ధం చేసుకొనే అవకాశం ఉందని నాస్‌కామ్ అభిప్రాయ పడింది. ప్రస్తుతం పరిశ్రమ ఇందుకోసం దాదాపు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోందని వెల్లడించింది. అమెరికాలో వ్యాపారం చేస్తున్న భారత్‌కు చెందిన కంపెనీలు కొన్నేళ్ల నుంచి నిలకడగా హెచ్1బీ వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించు కొంటూ వస్తున్నాయని నాస్‌కామ్ వెల్లడించింది. స్థానికులనే నియమించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించాయి. భారత్‌కు చెందిన టాప్‌టెన్ కంపెనీలు 2015లో 14,792 హెచ్1బీ వీసాలు తీసుకొంటే.. 2024 నాటికి అది 10,162 వద్దకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయని వెల్లడించింది. ఈక్రమంలో వీసా ఫీజు పెంపు ప్రభావం భారత్ కంపెనీలపై నామమాత్రంగా ఉంటుంది.






# స్నో కింగ్డమ్‌లో
## దసరా దాండియా సంబురాలు

దాండియా ఆటలు, బతుకమ్మ సంబురాలు ఒకే సారి చేయ్యలనుకుంటున్నారా అది కూడా మంచు సోయాగాల్లో ఆడి పాడి సరదాగా గడపాలనుకుంటున్నారా.. అయితే ఈ దసరాకి హైదరాబాద్ రావల్సిందే. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటే విదంగా స్నో కింగ్డమ్ సిద్ధమైంది. కొండాపూర్ శరత్ సిటీ మాల్ స్నో కింగ్డమ్ మంచు సోయాగాల్లో పిల్లలకు సరికొత్త థ్రిల్ అందించేలా ఏర్పాటు చేసింది. స్నో దాండియా పేరుతో హైదరాబాద్ వాసులకు 11 రోజులు పాటు మంచులో ఆటా- పాటలతో స్నో కింగ్డమ్ అలరిస్తుంది. దుర్గాదేవిని పూజిస్తూ దాండియా నృత్యాలు చేయడం గుజరాతీ, రాజస్థానీల ఆచారం. దసరా నవరాత్రుల సమయంలో ఎక్కువగా దాండియా ఆటలే కనిపిస్తాయి. అలాంటి దాండియా మంచులో చేస్తే ఎలా ఉంటుంది? అలాంటి ఉత్సాహాన్ని హైదరాబాద్ వాసులకు అందించేందకు స్నో కింగ్డమ్ సిద్ధమైంది. ఈ నవరాత్రులల్లో తొమ్మిది రోజులు.. దాండియా ఆట పాటలతో పాటు బతుకమ్మ సంబరాలతో సరికొత్త సోయగాలతో స్నో కింగ్డమ్ అలరించనుంది. దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న దసరా ఉత్సవాలుకు దేశ వ్యాప్తంగా సంస్కతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తు ఈ వేడుకలు నిర్వహిస్తుంది. కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో ఈ బతుకమ్మ దాండియా వేడుకలను స్నో కింగ్డమ్ ఏర్పాటు చేసింది. ఇందులో మంచు ప్యాలెస్‌లు, మంచుతో కప్పిన పర్వతాలు, బ్లాక్ సీల్స్, ఓక్ చెట్లు, ఇగ్లూలు, ధ్రువపు ఎలుగుబంట్లు చూపరులను కట్టిపడేస్తున్నాయి. 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ స్నోకింగ్డమ్ ఏర్పాటు చేశారు. పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.650 రూపాయలుగా టికెట్ ధర నిర్ణయించారు. మంచులో ఆడుకోవడం, టోబో గానింగ్, స్నో స్లైడింగ్, స్నో రాక్ క్లైంబింగ్, స్నో డ్యాన్స్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. దసరా పండుగ పురస్కరించుకొని ఇప్పుడు దాండియాను సైతం జోడించారు. అలాగే మంచులో ఆడుకోవడానికి అవసరవయ్యే సూట్ కూడా వాళ్లే ఇస్తున్నారు. మొత్తంగా మంచులో ఎంజాయ్ చేయడానికి దాండియా ఆడటానికి ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేకుండా..మన హైదరాబాద్‌లోనే ఏర్పాటైన ఈ స్నోకిండ్ డమ్ మీకు మంచి వినోదాన్ని పంచుతుంది. దాండియా కేవలం అందరూ కలిసి ఆనందించడానికి ఆడుకొనే ఆటలు మాత్రమే కావని..ఇది ఆరోగ్యపరంగా, ఫిట్ నెస్ పరంగా ఎన్నో ప్రయోజానాలు ఉన్నాయని స్నోకింగ్ డమ్ మేనేజింగ్ డైరెక్టర్ పువ్వాడి హరిక తెలిపారు. దాండియా డ్యాన్ ఒత్తిడిని తగ్గిస్తుందని..ఈ దసరా నవరాత్రుల్లో 11 రోజులు..దాండియా ఆడి అలసిపోయి ప్రశాంతంగా నిద్రపోతారన్నారు. డాండియా ఒత్తిడి, ఆందోళన కూడా దూరం చేస్తుందంటున్నారు. అలాగే ఎంతో సరదాగా సాగే ఈ ఆట బత్తిడిని దూరం చేయడంతొ పాటు మానసికొల్లాసాన్ని కూడా అందిస్తుందని హరిక అన్నారు.

## జ్యువెలరీ షోరూమ్‌ను ప్రారంభించిన సునీతమహేందర్ రెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 22(నినాదం):** సోమవారం తాండూర్ పట్టణంలో గాంధీ చౌక్ లో మాజీ జడ్పి ఛైర్పర్సన్ సునీతమహేందర్ రెడ్డి సాయి వైభవ్ ఫ్యాషన్స్ 1గ్రామ్ గోల్డ్ జ్యువలరీ షోరూం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్ గుప్తా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీదర్ రాజశేఖర్, అబ్దుల్ ఖవి, యువ నాయకులు బిర్కెట్ రఘు,పునీత్ కుమార్,అయ్యూబ్ ఖాన్,సంకేత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హెూంగార్డులకు ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు అందజేత



**వికారాబాద్, సెప్టెంబర్ 22 (నినాదం):** వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ డీజీపీ కార్యాలయం నుంచి అందిన ఉలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, సోమవారం ఎస్పీ కార్యాలయంలో హెూంగార్డులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో హెూంగార్డులు అంతర్భాగమని, నిరంతరం పోలీసులతో భుజం భుజం కలిపి సేవలందిస్తున్నారని అన్నారు. వర్షం, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెూంగార్డులు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జాకెట్లు, రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హెూంగార్డులు క్లిష్టమైన బందోబస్తు విధులు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, వివిధ సందర్భాలలో పోలీసులకు కీలకమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని ఎస్పీ ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోనూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని, ట్రాఫిక్ నియంత్రణ, పండుగలు, ఎన్నికల సమయంలో నిరంతరాయంగా తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. హెూంగార్డులు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనని సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. హెూంగార్డుల సంక్షేమానికి పోలీసులు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్ పాషాతో పాటు పలువురు హెూంగార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, సెప్టెంబర్ 22 (నినాదం) :** మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఫేజ్-1 మెయిన్ రోడ్డులో మంచిననీటి పాత పైప్ లైన్ పగిలి మంచినీటిలో మురుగు నీరు కలిసి కలుషిత నీరు రావడంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డీఐ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, గోవిందరెడ్డి, ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదాసు లక్ష్మీ నారాయణ, నేమూరి మహేష్ గౌడ్, రమణ, శివ, దుర్గయ్య, బాబూరావు, నరేష్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై సత్వర పరిష్కార చర్యలు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో 95 ఫిర్యాదులు





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్22 (నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టెట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి రాధికగుప్తా 95 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆశాలపై పని భారం తగ్గించాలి

### అల్వాల్ పిహెచ్‌సి ఎదుట ధర్నా



**అల్వాల్, సెప్టెంబర్ 22 (నినాదం):** ఆశ వర్కర్లతో వర్క్ చేయించకూడదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జిల్లా ఉపాధ్యక్షురాలు కోమలత అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతఆశా వర్కర్లతో ఆన్లైన్ పని చేయించకూడదని పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న ఎల్సిడిసి సర్వే అమౌంటు హెచ్ బి వై సి . ఎల్డర్లి కేర్ ట్రైనింగ్ ఇన్సెంటివ్ అడల్ట్ బి సి జి సర్వే ఇన్సెంటివ్ చెల్లించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 18000 ఇవ్వాలని ఆశల సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఏ జిల్లాలో లేని విధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఆశాల తోటి ఆన్లైన్ పని చేయించడం జరుగుతుంది వారన్నారు. ఈపని భారాన్ని తగ్గించమని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఇది ఆశలే చేయాలని కమిషనర్ చెప్తున్నారని ఆన్లైన్ వరకు చేయని యెడల ఆశాలను విధుల నుంచి తొలగిస్తామని పారితోషకాలు ఇవ్వమని అధికారులు బెదిరిస్తున్నారు మాతా శిశు ఆరోగ్యం కోసం ఆశలను నియమించడం జరిగింది. కానీ ఇప్పుడు ప్రతిసర్వేకు ఆశల్ని వినియోగించుకుంటున్నారు అయినప్పటికీ ప్రజారోగ్యం కోసం ఆశా కార్యకర్తలు తలవగి ఎన్నో సర్వేలు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. ఇదే పని తలబారం అనుకుంటే ఇప్పుడు గత రెండు సంవత్సరాలగా ఆన్లైన్ పని భారం కూడా ఆశాలపైనే వేస్తున్నారు వీరికి దానికి సంబంధించిన ట్యాప్స్ ఫోన్స్ నెట్ సౌకర్యం ఇలాంటివేవీ ఇవ్వకుండానే పనిచేయడం ఎంతవరకు సమంజస మనీ ప్రశ్నించడం జరుగుతుంది ఇప్పటివరకు ఎన్ని సర్వేలు ఇన్ ఫ్రంట్ లేకపోయినా చేసినప్పటికీ అధికారులు వాటిని గుర్తు పెట్టుకోవడం లేదు ఇప్పుడు ఆన్లైన్ పని చేయనన్ని చెప్పడంతో అధికారులు ఆశాలను మీరు ఏం పని చేస్తున్నారంటూన్నఅవమాన పరుస్తున్నారు. అధికారులు ఈ బెదిరింపులు మానుకుని ఆశల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని పాపులేషన్ కి తగ్గట్టుగా స్టాఫ్ ని ఇవ్వమని అడగాలని ఎవరి స్థాయిని బట్టి వాళ్లకు ఆ పనులు కేటాయించాలని డిగ్రీలు చదువుకుని కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వ్యక్తులు చేయాల్సిన పనుల్ని పనికి పారితోషికం పేరుతో నియమించుకున్న ఆశాలతో చేయించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని ఆశల్ని ఆన్లైన్ పని నుండి తొలగించాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో అల్వాల్ పీఏసీ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### మల్కాజ్గిరి రైల్వే సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి



**అల్వాల్, సెప్టెంబర్ 22(నినాదం):** మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలలో ఒకటైన రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాత్సవని, హైదరాబాద్ డిఆర్ఎం శ్రీ సంతోష్ కుమార్ వర్మని, సికింద్రాబాద్ డిఆర్ఎం శ్రీ గోపాలకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న రైల్వే ఆర్ యు బి ల నిర్మాణం మరియు డ్రైనేజ్ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అధికారులు సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. వాజ్‌పాయి నగర్ ఆర్ యు బి నిర్మాణానికి త్వరితగతిన చర్యలు. జనప్రియ అపార్ట్‌మెంట్స్ ఆర్ యు బి అభివృద్ధి పనుల ప్రారంభం .బొల్లారం రైల్వే బజార్ కొత్తబస్తీ బజార్ ప్రాంతంలో డ్రైనేజ్. భుదేవి నగర్ సమీపంలో రైల్వే డ్రైనేజ్ సమస్య మౌలాలి శ్రీనగర్ కాలనీ పరిధిలో డ్రైనేజ్. ఆర్కే పురం ఫ్లై ఓవర్ నిర్మాణానికి డ్రాయింగ్స్ ఆమోదం కోసం.భవానీనగర్ (141వ డివిజన్)లో డ్రైనేజ్ సమస్య పరిష్కారం వినతి పత్రం అందజేశారుఈ సమావేశంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, అమీన్‌ఉద్దీన్, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, భాగ్యానందరావు, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వారిని పోలీసులకు పట్టించాలి

### సీఐ ప్రశాంత్




**అల్వాల్, సెప్టెంబర్ 22( నినాదం):** దొంగతనం చేసిన వారిని పట్టుకుని దొంగలకు తగిన శిక్ష పడే విధంగా పోలీస్ వ్యవస్థ పై ఉందని అల్వాల్ సిఐ ప్రశాంత్, డిఐ తిమ్మప్ప అన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ లోతుకుంట బ్రాంచ్ అల్వాల్ శ్రీ సాయి నగర్ ఎన్క్లేవ్ లో సమావేశమైనారు ముఖ్య అతిథులు అల్వాల్ సీఐ ప్రశాంత్ డి ఐ తిమ్మప్ప గ్రేట్ హైదరాబాద్ సెంట్రింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాష గ్రేటర్ హైదరాబాద్ స్క్రాప్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొడాలి సత్యనారాయణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్నో లక్షల పెట్టుబడి పెట్టి సెంట్రింగ్ పనులు చేస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ జీవన ప్రయాణం జరుగుతుందని అలాంటప్పుడు ఈ మధ్యన సులభంగా దొంగతనం చేసి స్క్రాప్ దుకాణంలో అమ్ముతున్నారని దాని వలన జీవితాలు రోడ్డున పడ్డాయి అని ఆవేదన వ్యక్తం చేశారు దొంగతనం చేసిన సెంట్రింగ్ బాక్సులు కానీ మెటీరియల్ స్క్రాప్ దుకాణములు వారు కొన కుండ ఉండాలని వారు స్క్రాప్ దుకాణంల వారిని కోరారు. ఒకరికొకరు సహకరించుకుంటూ దొంగతనం చేసిన వారిని పట్టించి పోలీసులకు అప్పగించాలని పేర్కొన్నారు .దొంగతనం చేసిన వారిని పట్టుకుని తగిన శిక్షలు పడే విధంగా చూసే బాధ్యత పోలీస్ వ్యవస్థ పై ఉన్నదని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ,నరసింహ, చంద్రశేఖర్ ,మహేష్ ,రవి ,రాజు, శివ గంటి రాజయ్య ,నరసింహ, రాజేందర్, రవి, రవీందర్ పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బాధిత కుటుంబానికి.. ఆర్థికసాయం అందజేత



**మహేశ్వరం, సెప్టెంబర్ 22 (నినాదం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మమ్మద్ అనారోగ్యాలతో మరణించడం జరిగింది.ఈ విషయం లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ... తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ముకురాల అశోక్ గౌడ్ ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బంగారుగడ్డ రాజశేఖర్, మాజీ వార్డ్ నెంబర్ దేశామోని రాములు, వడ్డే ఆంజనేయులు, జీన్నుకుంట్ల చంద్రశేఖర్, జనిల్, జిన్నుకుంట్ల దాస్, హైమద్, సమ్మద్ తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**అల్వాల్, సెప్టెంబర్ 22 (నినాదం):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని డివిజన్లలోని బాక్స్ డ్రైన్లు, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చ జరగ్గా, ఎమ్మెల్యే మర్ రాజశేఖర్ రెడ్డి అధికారులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో నీటి ప్రవాహానికి సమస్యగా మారిన నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే మర్రి పేర్కొన్నారు. సంతోష్ మాత టెంపుల్ నుండి నాగదేవత టెంపుల్ వరకు వయా దీన్ దయాల్ నగర్ మెయిన్ రోడ్ మీదుగా 1000 యం యం డి ఐ ఏ ఆర్ సి సి పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీ.ఈ.ఈ లు మహేష్, లౌక్య, అసిస్టెంట్ ఇంజనీర్లు సత్యలక్ష్మి, మధురిమ, నవీన్ పాల్గొన్నారు.దీన్ దయాల్ నగర్ కాలనీ వాసులు సంపత్ యాదవ్, శ్రావణ్, చిరంజీవులు ,రఘునాథ్, ఉపేందర్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## దేవర యంజాల్ దేవాలయ భూములు అన్యాక్రాంతం

### రక్షణ చర్యలు తీసుకోవాలని పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్22,(నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ మండలం దేవర యంజాలలో దేవాలయం భూములు అన్యాక్రాంతం అయితున్నాయి.. కొందరు వ్యక్తులు అక్కడ యథేచ్ఛగా భూముల వ్యాపారం చేస్తు సామాన్య ప్రజల నుండి కోట్ల రూపాయలు దండుకుటన్నున్నారని దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. చర్యలు తీసుకోవాలని బారీగా నినాదాలు చేసారు. జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం దేవర యంజాల దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ నాయకులు సాయి గౌడ్ మాట్లాడుతూ సుమారు 40 ఎకరాలు దేవాలయ భూమి.. అక్కడ కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా భూముల వ్యాపారం చేస్తున్నరు. పట్టాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత మాటలతో అమాయక ప్రజల వద్ద డబ్బులు దండు కుంటూ దగా చేస్తున్నరని చెప్పారు. దేవుడి భూములకు ఎట్లా పట్టాలు వస్తాయి.? ఇక్కడి అక్రమాలపై గతం లో కలెక్టర్ ఆదేశాలు కూడ ఇచ్చారని వివరించారు. ఇప్పుడు కొందరు వ్యక్తులు పట్టాలు వస్తున్నాయి అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నరు వారిపై చర్యలకు డిమాండ్ చేస్తూ దేవాలయ భూములను రక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరామన్నారు. రక్షణ చర్యలు తీయనుకుంటామని అదనపు కలెక్టర్ తమకు హామీ ఇచ్చారని సాయి గౌడ్ పేర్కొన్నారు.

### అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సహకారం



**మహేశ్వరం, సెప్టెంబర్ 22 (నినాదం):** ఉప్పల ట్రస్ట్ అధినేత, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ గారి సహకారంతో లిపోలేపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబం అయినటువంటి సిరిగని లాలయ్య ఇంటి నిర్మాణానికి పోలేపల్లి మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాధుల సత్యనారాయణ ఆధ్వర్యంలో రెండు ట్రాక్టర్ల ఇసుక మరియు 40 బస్తాల సిమెంటు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలయ్య. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంతుక వెంకటయ్య పార్టీ నాయకులు కొమ్మగొని వెంకటయ్య గౌడ్. తిరుపతయ్య గౌడ్. ఒగ్గు వెంకటయ్య .శేఖర్. వెంకటేష్. బాలకృష్ణయ్య. రాజు. శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఉప్పల వెంకటేష్ గారికి లాలయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఆశా వర్కర్లకు పనిభారం మోపడం దారుణం

### ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 22 (నినాదం):** ఆశా వర్కర్లకు పనిభారం పెంచకూడదని కార్మికులుగా గుర్తించి రూ. 18 వేల జీతం అందజేయాలని ఆశా వర్కర్స్ సిఐటియు యూనియన్ నాయకులు అన్నారు. ఆశ వర్కర్లకు ఆన్లైన్ పేరుతో పని భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సోమవారం ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ సర్వేల పేరుతో ఆశాలను ఇబ్బందులు పెట్టడమే కాకుండా ఆన్లైన్ అంటూ మరో పని చెప్పడం ప్రభుత్వానికి తగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యకర్తలపై బెదిరింపులు మానుకొని సంక్షేమానికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### మేడ్చల్ జిల్లా టీబీ అధికారి శ్రీదేవి



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 22 (నినాదం):** క్షయ వ్యాధిగ్రస్తులు ధూమపానాలకు దూరంగా ఉండి పోషకాహారం తీసుకోవాలని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా టీబి అధికారి శ్రీదేవి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజదై చంద్ర ఆధ్వర్యంలో సోమవారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా టీబి అధికారి శ్రీదేవి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ దావకానాలకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందజేయాలని సరిపడా మందులను ముందస్తుగా పెట్టుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హిమజ, వైద్య సిబ్బంది ఫాతిమా, రామకృష్ణ, వెంకన్న, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని స్థానిక అవసరాలకు కేటాయించండి

### మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే వినతి



**నాచారం, సెప్టెంబర్ 22 (నినాదం) :** ఐటీ, పరిశ్రమల శాఖ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబుని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీకి ఎదురుగా ఎన్ ఎఫ్ సి కంపెనీ ప్రహరీగోడను అనుకోని ఉన్న టీఎస్ఐఐసీ కి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ ఎఫ్ సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది. ఇట్టి స్థలాన్ని టీఎస్ఐఐసీ మౌలాలి ఐలా వారికీ ప్రభుత్వం అప్పగించడం జరిగింది అని ఆయన అన్నారు. ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు మరియు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్ ఎఫ్ సి కి అనుకోని కడుతున్న ప్రవారీ గోడ నీ ఆపాలని కోరారు. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ని, రాచకొండ సీపీ కి ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగిందీ. సానుకూలంగా స్పందించడం తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగరం బాబు , దుర్గయ్య, బాలు నాయక్ శంకర్ నాయక్, రవి గంగాధర్, రమణ మరియు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి అరుదైన పురస్కారం



**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి ఆర్ సరిత శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఈనెల 25న హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి బోధన చేయడంతో పాటు వారిని ఉన్నతమైన లక్ష్యాల దిశగా ప్రయాణించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థుల భావి జీవితానికి బంగారు బాటలు వేస్తున్న సరితకు ఈ అవార్డు రావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తోటి ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.

### వీణవంకలో ఘనంగా సాగిన

## పోషణ మాస ఉత్సవాలు

**అంగన్వాడీల నిర్వహణ పారదర్శకంగా సాగాలి**

**ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ సిడిపిఓ సుగుణ**



**జమ్మికుంట సెప్టెంబర్ 22 ( నినాదం):**
ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వీణవంక సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు పోషణ మాసం సందర్భంగా పోషణ ఉత్సవాలపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని వీణవంక లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ హాజరయ్యారు. పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీ టీచర్ల ఉద్దేశించి వారు మాట్లాడు తూ.. పోషణ మాసంలో పోషణ ఉత్సవాలను, ఈసీసీఈ పై అవగాహన కార్యక్రమా లను అంగ న్వాడి సెంటర్లలో ఘనంగా జరపాలన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు.అందులో భాగంగా అంగన్వాడి టీచర్లు,ప్రీస్కూల్పిల్లలకు సృజనాత్మకత కలిగించే బొమ్మల తయారుచేసి ప్రదర్శన చేశారు. పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తయారుచేసి అంగన్వాడీ టీచర్లుఅబ్బురపరిచారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో భాగంగా బతుకమ్మలను పేర్చి, సంతోష సంబరాలతో బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుగుణ తో పాటుగా, వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, అంగన్వాడి టీచర్లు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.


## మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన యూత్ సభ్యులు



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (నినాదం):**
మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు ను సోమవారం జమ్మికుంట మండలంలోని యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ నాయకుడు లకిడే రాజు మాట్లాడుతూ జమ్మికుంట ప్రాంతానికి చెందిన సంపత్ రావు గారిని మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం ముఖ్యంగా యువతకు అన్ని విధాలుగా అండగా ఉండే సంపత్ రావు ని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం వలన జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం తీసుకువస్తాడని తెలిపారు. అతని నాయకత్వంలో యువకులు ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారవుతారని రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గడ్డం శ్రీవర్ష,రేవెల్లి బాలు,హరికృష్ణ, విష్ణు,శ్రీనివాస్,గణేష్ బిజెపి నాయకులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, మోడెమ్ రాజు, గర్రెపెల్లి నిరుపమ, బుర్గుపల్లి రాము రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

**మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల**



కరీంనగర్, సెప్టెంబర్ 22(నినాదం) తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగుల కమలాకర్ సభ్యత్వం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు గంగుల కమల కర్ మాట్లాడుతూ,తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగాలన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచి ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపులందరూ సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కార్యదర్శి పూదరి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు మిడిదొడ్డి నవీన్ మరియు మున్నూరుకాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి పీఠాధిపతుల ఆలోచనలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి

**శైలపుత్రి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్**



**వేములవాడ, సెప్టెంబర్ 22 (నినాదం) :** శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి ఆలోచన లకు అనుగుణంగా వారి ఆదేశాల మేరకు వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొలువైన శైల పుత్రి అమ్మవారిని ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేసుకు న్నట్లు తెలిపారు. గత నవంబర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 8 మంది మంత్రులతో కలిసి దేవాలయ అభివృద్ధికి పునాది రాళ్లు వేసుకోవడం జరిగింద న్నారు. ఇట్టి అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు, 76 కోట్లతో ఆలయ విస్తీర్ణం, 35 కోట్లతో అన్నసత్రం ఏర్పాటు వంటి పనులు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు శృంగేరి పీఠాధిపతులు విధుశేఖర భారతి స్వామి వారి తెలంగాణ పర్యటన నేపథ్యంలో వేములవాడకు వచ్చి ఆలయ అభివృద్ధిలో తమ సూచనలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, నాయకులు పుల్కం రాజు తదితరులు ఉన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో భారీగా తగ్గనున్న ధరలు

**ప్రధాని నిర్ణయం చరిత్రత్మకం**

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**

**ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (నినాదం):**
దేశ ప్రజలందరికి దసరా పండుగ కానుకగా జీఎస్టీ తగ్గింపు చేసినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రధాని మోడీ జీఎస్టీ స్లాబ్ 28% నుంచి 18% తగ్గింపు నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ఎలక్ట్రానిక్ పరికరాలపై ద్విచక్ర వాహనాల పై గరిష్టంగా 15000 రూపాయలు, కార్ల ధరల పై లక్షా నుండి నాలుగు లక్షల వేల వరకు తగ్గింపు వల్ల మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని తెలిపారు. అలాగే స్లాబ్ 12% నుండి 5% తగ్గింపు వల్ల ఇంట్లోకి వాడే నిత్యావసర ధరలు తగ్గనున్నాయని, 5% ఉన్న స్లాబ్ మొత్తం మినహాయింపు ఇవ్వడం వల్ల అత్యావసర మందుల ధరలు, రోజు వాడే బిపి, షుగర్ మందుల ధరలు తగ్గనున్నాయి అని తెలిపారు. మోడీ దేశంలోని ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు జీఎస్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు మేలు జరిగే సూచనలు చేయాలని హితవు పలికారు, పట్టణ ఉపాధ్యక్షులు అప్పం మధు యాదవ్, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, బల్సుకూరి రాజేష్ పాల్గొన్నారు

## సామాజిక అవగాహన కార్యక్రమంలో పారమిత పాఠశాల విద్యార్థులు




**కరీంనగర్, సెప్టెంబర్ 22(నినాదం):**
స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు గత శనివారం నిర్వహించిన వ్యర్థాలపై అవగాహన కార్యక్రమాలను ఎంతో ఉత్సా హంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలుష్యాన్ని నివారిం చడం, సహజ వనరులను పరిరక్షించడం నగరంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడటానికి వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతపై అవగా హన తీసుకురావడం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చడం యొక్క ప్రధాన లక్ష్యాలు. పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ లో ఆరు భాగాలుగా అంటే చెత్తను తగ్గించడం, మరమ్మతు చేయడం, పునర్వినియోగం చేయడం, రీసైకిల్ చేయడం మరియు కుళ్ళిపోవడంపై కూడా దృష్టి సారించారు.ఈవ్యర్థాలు, పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు మరియు రసాయన వ్యర్థాలు వంటి వివిధ రకాల వ్యర్థాలను గుర్తించడం. వర్గీకరించడం వాటిలోని పారవేసే వ్యవస్థ. శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, 9వ తరగతి విద్యార్థులు జి. అదితి, ఎస్. సాన్విక, మీహా ముబారక్, వి. అమోగ్ సాయి మరియు ఎస్. జయకృష్ణ వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సామాజిక అవగాహనను తీసుకువచ్చారు. నగరంలో రైల్వేస్టేషన్ , బస్ స్టేషన్ , ఆసుపత్రి వంటి వివిద ప్రదేశాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత లు పాల్గొన్నారు.

## చెరువు కాదిది... ప్రధాన రహదారి

**వేములవాడలో దంచికొట్టిన వాన**

**వాహనాల రాకపోకలకు అంతరాయం**



**వేములవాడ, సెప్టెంబర్ 22 (నినాదం) :**
భారీ వర్షానికి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుండి నంది కమాన్ వెళ్లే ప్రధాన రహదారి వర్షపు నీటితో చెరువును తలపించింది. సోమవారం సాయంత్రం సుమారు రెండు గంటల పాటు వాన దంచికొట్టింది. దీంతో ప్రజలు ఇండ్లకే పరిమితం కాగా వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో గుంతలమయంగా రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్ డిపో ముందు ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అయ్యప్ప ఆలయం ముందు పూర్తిగా వర్షపు నీరు నిలిచిపోయింది. వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలి

**ప్రతిభకు పట్టం కట్టిన అల్ఫోర్స్ అటెంప్ట్ 2025 ప్రతిభ పరీక్ష**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 22(నినాదం):**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని ప్రతిభగల వారిని ప్రోత్సహించడం అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి అటెంప్ట్ పరీక్ష ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అనేక సంచలనాత్మక ఫలితాలను సాధించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంతో పాటు వారిని ఉన్నత స్థానాల్లో స్థిరపడేటట్టు అల్ఫో ర్స్ కృషి చాలా ప్రశంసనీయమని చెప్పడం లో ఏటువంటి సందేహం లేదని వారు చెప్పారు. విద్యార్థులకు న్యాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా భారతదేశంలో అత్యుత్తమ అధ్యాపకులచే రెండు సంవత్సరాల పాటు ఐఐటి, నీట్ లో అత్యుత్తమ శిక్షణ పొందడానికై ప్రోత్సాహకాలను అందించడానికి ఈ పరీక్షను తెలంగాణ రాష్ట్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నేడు చాలా వేడుకగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని చెప్పారు.రెండు రోజుల్లో ఈ ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని అత్యుత్తమ, విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలతో పాటు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు.నేను నిర్వహించిన పరీక్షలో 634 విద్యార్థులు మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్ష ఎస్ఎస్ఎస్సి, సీబీఎస్స 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అల్ఫోర్స్ పట్ల విశ్వాసం కలిగి వారి పిల్లలని ఈ పరీక్షకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రు లకు ధన్యవాదాలు తెలియజేశారు.ప్రారంభానికి ముందు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పరీక్ష సంబంధించి నటువంటి మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, వివిధ పాఠశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన దుర్గామాత



వెల్గటూర్ అంబేడ్కర్ కూడలి వద్ద..

**వెల్గటూర్, సెప్టెంబర్ 22(నినాదం న్యూస్):** మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.వెల్గటూర్ మండల కేంద్రంలో,పాశిగామ గ్రామంలో అలాగే పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను శోభాయాత్రగా తరలించి మంటపాల్లో ప్రతిష్టించారు.మండల కేంద్రంలో అంబేడ్కర్ కూడలి,ప్రధాన వీధుల మీదుగా దుర్గా మాత ప్రతిమను యువకులు,చిన్నారుల నృత్యాల మధ్య,డీజే చప్పులతో ఊరేగించి ఆయా మండపాల్లో దుర్గా మాత విగ్రహాలను వేద పండితుల వేద మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా ప్రతిష్టించారు.ప్రధాన వీధుల మీదుగా డప్పు వాయిద్యాల మధ్య నిర్వహించిన శోభాయాత్రకు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.శరన్నవరాత్రులు అమ్మవారు భక్తులచే పూజలు అందుకోనున్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలి



**వేములవాడ, సెప్టెంబర్ 22 (నినాదం) :** ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రతి స్వయం సేవకుడు పాల్గొని విజయవంతం చేయాలని పురాణం రాము అన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న పురాణం రాము మాట్లాడుతూ గత వంద సంవత్సరాల క్రితం ఏర్పడిన ఆర్ఎస్ఎస్ అనేక సేవా కార్యక్రమాలతో భారతమాత సేవకై నిత్యం కదులుతున్నదన్నారు. దేశ సేవకై ఎంతో మంది స్వయం సేవకులు వారి వ్యక్తిగత జీవితాలను వదిలి భరతమాత సేవలో నిమగ్నమయ్యారని తెలిపారు. రానున్న విజయదశమితో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప మండల ప్రముఖ్ బారాజు కిషన్ రెడ్డి, ప్రచారక్ సాయిరాం, శిశుమందిర్ సంచలన సమితి సభ్యులు ఘర్షకుర్తి వెంకటేశ్వర్లు, బౌద్ధిక్ ప్రముఖ్ మ్యాన ప్రసాద్, మంద రాజేందర్, సింగర వేణి హరీష్, శాంత్, మహేందర్, మంద ఆంజనేయులు, నితీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ శిబిరాలు

**పిసిసి, ఎస్టిసెల్ సమన్వయకర్త కోట్యా నాయక్**

**జిల్లా కాంగ్రెస్ ఎస్టిసెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్**




**కరీంనగర్, సెప్టెంబర్ 22(నినాదం):**
డిసిసి కార్యాలయంలో పిసిసి, ఎస్.టి.సెల్ సమన్వయకర్త కోట్యా నాయక్ జిల్లా కాంగ్రెస్ ఎస్.టి.సెల్ అధ్యక్షులు బానోతు శ్రావన్ నాయక్ తో పాటు, పలువురు ఆదివాసీ నేతలతో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కోట్యా నాయక్ మాట్లాడుతూ, ఈనెల 25,26,27 వరుసగా మూడు రోజులపాటు రాష్ట్ర ఆదివాసి సెల్ కార్పొరేషన్ చైర్మన్ డా . బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి కార్యాల యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రారంభ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపినారు. ముగింపు శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై శ్రమదానం కార్యక్రమాలతో పాటు, శిక్షణ శిబిరంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. రెండవ రోజు లేదా చివరి రోజున ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్లు సైతం ఈ శిక్షణ శిబిరాలలో పాల్గొని ఆదివాసీల చరిత్ర వారి జీవన విధానం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం తదితర అంశాలపై ప్రసంగిస్తారని అన్నారు.మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాలలో ఆదివాసుల హక్కులు సమస్యలు వారి అభివృద్ధి నాయకత్వ లక్షణాల పెంపుపై సంక్షేమ కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు, ఆహ్వాన పత్రికలు అందజేయడం జరుగుతుందని ఈ శిక్షణ శిబిరాలలో పాల్గొనే పురుషులు, మహిళ కార్యకర్తలకు భోజనాలతో పాటు అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆదివాసి బిడ్డలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు శిక్షణ శిబిరాలలో తప్పక పాల్గొనాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ పత్రిక విలేకరుల సమావేశంలో..నగర కాంగ్రెస్ ఎస్టి అధ్యక్షులు కుర్ర పోచయ్య, లావుడియా రంగా నాయక్, సుధాకర్ నాయక్, మోతిలాల్ నాయక్, వినోద్ నాయక్, బాలు నాయక్, సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వాసికి అరుదైన గౌరవం

**-జయశంకర్ విద్యారత్న పురస్కారం అందుకున్న స్రవంతి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (నినాదం):**
జమ్మికుంట పట్టణానికి చెందిన యాంసాని స్రవంతి కి అరుదైన గౌరవం దక్కింది. రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి, వైద్యులకు గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణానికి చెందిన యాంసాని స్రవంతి, హుజరాబాద్ మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన చాడ దేవేంద్ర కు విద్యారంగంలో ప్రొఫెసర్ జయశంకర్ విద్యారత్న పురస్కారం లభించింది. అదేవిధంగా పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన యాళ్ల శిరీష కు రుద్రమదేవి శౌర్య పురస్కారం, ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూడూరు చైతన్య రెడ్డికి పుడమిపుత్ర పురస్కారం, కందుల గ్రామానికి చెందిన కొన్నే సమ్మిరెడ్డి కి కళా రత్న పురస్కారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. విద్యారంగంలో విశేష కృషి చేసిన లెక్చరర్స్ కు వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ అవార్డు ఇవ్వడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు.

## దుర్గా దేవి నవరత్రోత్సవాలు ప్రారంభం

**మల్యాల, సెప్టెంబర్ 22( నినాదం):** బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు మల్యాల మండలంలో సోమవారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో అమ్మవారి మూలవిరాట్ కు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం అనంతరం నూతన పట్టువస్త్రాలంకరణ గావించారు. మల్యాల మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన నవదుర్గ అలాగే మఠం అంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన నవశక్తి దుర్గామాత అలాగే వాణి విద్యాలయం పాఠశాలలో దుర్గాదేవి విగ్రహాలను భక్తులు కళాకారులు ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ప్రాణ ప్రతిష్ట చేసి పూజలు చేశారు.

## బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పిన అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్



**కరీంనగర్, సెప్టెంబర్ 22 (నినాదం):** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి గొప్ప నిదర్శనమని పండుగ ద్వారా సమాజంలో సుఖ సం తోషాలతో పాటు మహిళలకు సౌభాగ్యం సిద్ధిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేం దర్ రెడ్డి వారి సతీమణి డాక్టర్ వి.వనజ నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావి లాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో వైభవంగా నిర్వ హించినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ మహోత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారం భానికి ముందు ప్రాంగణంలో అం దంగా ఏర్పా టు చేసినటువంటి నవదుర్గ విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి బతుకమ్మకు పూజ చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బతుకమ్మ వైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అని తెలుసుకోవడం ద్వారా తెలంగాణలో నెలకొన్నటువంటి పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటారని చెప్పారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రకృతిని ఆరాధిస్తామని ప్రకృతిలో నెలకొన్నటువంటి పలు రుగ్మతులను తొలగించడానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కృషి చేయాలని సూచించా రు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చడమే కాకుండా వాటి యొక్క విషయాలను బతుకమ్మల ద్వారా దుర్గాదేవికి విన్నవించడం జరుగుతుందని చెప్పారు.చిన్నా పెద్ద తేడా లేకుం డా మహిళలందరూ ఉత్సాహంగా కోలాహలం నడుమ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవడం చివరి రోజున సద్దుల బతుకమ్మ పేరుతో సామూహికంగా నిర్వహించడం ద్వారా సమాజంలో కళా వైభవం కనబడుతుందని వారు చెప్పారు.తెలంగాణ రాష్ట్రానికి గొప్ప వైభవాన్ని తెచ్చిపెట్టే పండుగ బతుకమ్మ అని ఈ పండుగ మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా ఉత్సాహంతో జరుపుకుంటారని తెలిపారు.

## చీకట్లో బతుకమ్మ ఆడుతున్న రేగొండ మహిళలు



**హుస్నాబాద్/ అక్కన్నపేట సెప్టెంబర్ 22 నినాదం:** అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో నిన్న జరిగిన ఎంగిలిపూల బ తుకమ్మ సందర్భంగా బతుకమ్మ ఆడుకునే స్థ లంలో అధికారులు ఎ లాంటి విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం వహించారని గ్రామ మహి ళలు, ప్రజలు అధికారుల పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన బతుకమ్మ ఏర్పాటులకు అధికారులు సరిగా ఏర్పాటు చేయకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. చీకట్లోనే బతుకమ్మ ఆటపాటలతో క పూర్తిచేసి నిమజ్జనం చేశామని మహిళలు వాపోయారు.

## జాతీయ రహదారుల భూ సేకరణ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం):** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆయన సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.దసరా పండుగకు ముందే అన్ని జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి కావాలని చెప్పారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని ఉన్నారు.భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని అన్నారు.జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ ఈ ఈ మురళి, తదితరులు హాజరయ్యారు.

## సింగరేణి కార్మికులకు కానుక

### ప్రభుత్వం దసరా బోనస్ ప్రకటన

### భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ హర్షం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించడం పట్ల జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, డెప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను దసరా పండుగ సందర్భంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలకు వేర్వేరుగా పుష్పగుచ్చాలు అందజేసిన ఆయన బోనస్ ప్రకటనపై కృతజ్ఞతలు తెలిపారు. కాగా సింగరేణి లాభం మొత్తం రూ.2360 కోట్లు. అందులో కార్మికుల వాటా మొత్తం రూ. 819 కోట్లు. ఒక్కో కార్మికునికి రూ.1,95,610 ఇవ్వనున్నారు. ఈసారి కాంట్రాక్టు కార్మికులకూ రూ.5,500 చొప్పున బోనస్ను చెల్లించనున్నారు. దీంతో, భూపాలపల్లిలో 5,500 కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని, కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారి అని ఆయన తెలిపారు.

## బాల త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 22, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బాల త్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మొదటిరోజు సోమవారం మండలకేంద్రంలోని మండ పాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. పూజారులు కలుష పూజ అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు.

### తెలంగాణ ఉద్యమకారిణి

## నళినిని బతికించండి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 22 (నినాదం):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన డిఎస్పీ ఉద్యోగానికి తృణప్రాయంగా రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమంలో భాగస్వాములైన ఉమ్మడి నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ,భవనగిరి వాడి నళినిని బతికించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.సోమవారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామా చేసిన నళినీని పాలక పక్షాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అయినను భయపడకుండా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలికి ఉద్యమ ఉదృతికి పాటు పడ్డారని గుర్తు చేశారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కూడా నళిని ఇబ్బందులను ఎవరు గుర్తించలేదని చెప్పారు.అలాంటి ఉద్యమకారులకు ఇబ్బందులు వుంటే అందరూ స్పందించాలని కోరారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యం విషమంగా ఉందని,నిద్రలేని రాత్రులు,నొప్పులతో అవస్థలు పడుతున్నారని తక్షణం చికిత్స కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని బతికించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక ఉద్యమకారుని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నపుడూ స్పందించాల్సిన అవసరం ప్రభుత్వాలపై వుందని తెలిపారు.సమావేశంలో దాసరాజు జయరాజు, చేగొండి మురళీ, బసాని గిరి,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్ కష్టాలు ఎన్నటికీ తీరునో...



**నూతనకల్ సెప్టెంబర్ 22 (నినాదం):** రేషన్ డీలర్లకు ఆరు నెలలుగా ప్రభుత్వం కమీషన్ డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులో ఉన్నామని మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి శంకర్,జహంగీర్ న్యూస్ టుడే కు తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో కమీషన్ డబ్బులు రాక దసరా పండుగ కూడా జరుపుకోలేని పరిస్థితిలో ఉన్నామని, కేంద్ర కమీషన్,రాష్ట్ర కమీషన్ అని వేరువేరుగా కాకుండా ఒకే కమీషన్ డీలర్లకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో కనీస గౌరవ వేతనం రూ.5,000, కమిషన్ రూ.300 లకు పెంచి అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో అక్టోబర్ 1 నుంచి సమ్మెబాట చెయ్య పోతున్నామని, అందులో భాగంగా ఈనెల 23న హైదరాబాదులో తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం దశ,దిశ నిర్ణయించబోతున్నామని, ప్రతి జిల్లా నుంచి ఐదుగురు సభ్యులు పాల్గొననున్నారని, ప్రభుత్వం వెంటనే కమిషన్ విడుదల చేయకపోతే 1 నుంచి సమ్మెలో వెళ్లాలని ఈ సమావేశంలో తీర్మానం చేసుకొని వెళ్తున్నట్లు సంఘ నాయకులు,డీలర్లు అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 22( నినాదం) :** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా అధికారులతో కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.జిల్లా అధికారులు వారికి వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వారి సిబ్బందికి ఇదేవిధంగా ఆదేశించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 46, తక్కినవి వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి.



ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, భూములకు సంబంధించిన విషయాలు, తదితర అంశాలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయి.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న యూరియా..

### పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

### తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ

### అధికారుల తీరుపై రైతుల మండిపాటు

**మహాదేవపూర్ సెప్టెంబర్ 22, (నినాదం):** ఓవైపు రాష్ట్రంలో యూరియా కోసం రైతులు నాన్న కష్టాలు పడుతుంటే ఇదే అదనుగా కొంతమంది యూరియాను బ్లాక్ మార్కెట్ తో పాటు ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఆ శాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదంటూ రైతులు మండిపడుతున్నారు. జయశంకర్



భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఆదివారం రాత్రి ఆగ్రోస్ బి2 నుండి అక్రమంగా ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న యూరియా పోలీసులు పట్టుకున్న విషయం

విధితమే కాగా మండలంలోని సూరారం గ్రామంలో యూరియాను రూపాయలు 350 నుండి 400 రూపాయలకు గ్రామానికి చెందిన ఓ ఫర్టిలైజర్ యజమాని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం అంత వ్యవసాయ శాఖ అధికారులకు తెలిసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదంటూ గ్రామాల్లో చర్చ కొనసాగుతుంది. పట్టించుకోవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రైతాంగం కష్టాన్ని కూడా గుర్తించకుండా తమకేం సంబంధం లేదు అన్నట్టు వ్యవహరిస్తుండటం గమనార్హం. పోలీసులు పట్టుకొని విచారణ కొనసాగిస్తే తప్ప వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఏ నాడు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రైతాంగానికి మేలు చేసే పనులు మాత్రం చేయటం లేదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 12(నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గారిని పలువురు సామాజిక కార్యకర్తలు, వృత్తి నిపుణులు కలిసి ఈరోజు సన్మానించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ నిధికి 2 కోట్లు సి . ఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడం రైతాంగానికి పెద్ద ఊరట కలిగించే నిర్ణయం. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న ప్రాధాన్యతా చర్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.సామాజిక సేవలో ముందున్న నాయకులు బి.ఎల్.ఆర్ అని విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ చూపుతున్న కృషి స్ఫూర్తిదాయకం. ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తూ, సమస్యలు పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా ఆయన పేరుపొందారని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది. రైతాంగం అభివృద్ధి కోసం, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి



చేస్తానని, ప్రజలే నా బలం, వారి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి శశాంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్,టి.పి.టి.ఎల్.ఎఫ్. రాష్ట్ర నాయకురాలు యువరాణి, చార్టెడ్ అకౌంటెంట్ రఫీ, సాఫ్ట్వేర్ ఉద్యోగి దయామణి, సామాజిక సంస్కర్తలు వహీద్, జ్యోతి, గుత్తా జ్యోష్ణ, కృష్ణచంద్, గ్రేస్ అలాగే బి.ఎల్.ఆర్ బ్రదర్ దాసరి భీమేష్ పాల్గొన్నారు.

## నారక్కపేటలో ఘనంగా

## జన సురక్ష క్యాంపెయిన్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 22 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని నారక్కపేట గ్రామంలో ఈ రోజు జన సురక్ష క్యాంపియాన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు, కేసముద్రం, నర్సంపేట బ్రాంచ్‌లకు చెందిన బ్యాంక్ మిత్రులు పాల్గొని గ్రామ ప్రజలకు రీ-కేవైసీ, జన సురక్ష పథకాల నమోదు వంటి సేవలను అందించారు. ఈ సందర్భంగా యూబిఐ సెంట్రల్ ఆఫీసు నుండి విచ్చేసిన సీనియర్ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పి ఎం జె జె బి వై,ప్రధానమంత్రి సురక్ష బీమా పీఎం స్ బి వై, అటల్ పెన్షన్ యోజన ఏ పి వై , రీ-కేవైసీ తదితర పథకాల గురించి గ్రామస్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్మోయ్ కుమార్, సీజీఎం రీజనల్ డైరెక్టర్ (ఆర్‌బీఐ-హైదరాబాద్), ఆర్. గిరిధరన్, సీజీఎం (ఆర్‌బీఐ-ముంబై కో), కర్నే భాస్కరరావు, సీజీఎం జోనల్ హెడ్ (తెలంగాణ), ముత్యాల ఘనాన సుప్రభత్, జీఎం (ఆర్‌బీఐ-హైదరాబాద్), కమలాకర్ ఘంటి, డీజీఎం ఆర్‌హెచ్ (వరంగల్), ఎల్‌డీఎమ్ హవేలి రాజు, నోడల్ ఆఫీసర్ రవివర్మ, జీవన్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ బాలాజీ సి బి సి గ్రామ తరంగ్ ఇన్చార్జ్ జనార్దన్ రావు బ్యాంకు మిత్ర అడ్డగట్ల హుశంకర్ ఫీల్డ్ ఆఫీసర్ సుశాంత్ గ్రామ మహిళా నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్వీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు





### భక్తి శ్రద్ధలతో గౌరమ్మకు పూజలు

### సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 22 (నినాదం):** పట్టణంలోని ఎస్ వి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబురాలు జరిగాయి. విద్యార్థినిలు మహిళ అధ్యాపకులు. సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చారు. ఒక్కేసి పువేస్సి చందమామ... ఒక్క జాము ఆయే చందమామ అంటూ ఏమేమి పువ్వు ఎప్పునే గౌరమ్మ... ఏమేమి కాయేప్పునే గౌరమ్మ.. తంగేడు పూవెప్పునే గౌరమ్మ... తంగేడు కాయిప్పునే అంటూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: ప్రిన్సిపల్ వి. వెంకటేశులు**

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు ప్రకృతిలో దొరికే రంగు రంగు పూలతో మహిళలు బతుకమ్మను పేర్చి పూజిస్తారని పేర్కొన్నారు. చిన్నప్పటినుండే విద్యార్థులు ఆధ్యాత్మికతను అలవరుచుకోవాలని సూచించారు. ప్రకృతి రమణీయతతో పాటు రైతులకు కూడా సంతృప్తికరంగా ఉండే వాతావరణం తెలంగాణ అంతటా ఉంటుందని అలాంటి వాతావరణం లో ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగు రంగు పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగ వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి ఎన్ సి సి కోఆర్డినేటర్ నాగు నాయక్, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ కవిత అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

### 8 కేసుల నమోదు...ఆరుగురి అరెస్ట్

**మహాముత్తారం, సెప్టెంబర్ 22(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి, కనుకునూర్, సింగంపల్లి గ్రామాల్లో టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ శాఖ పోలీసులు సంయుక్తంగా నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ప్రోహిబిషన్ ఎక్సజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు,, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సజ్ ఆఫీసర్ వి? శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏసీ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టీమ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భూపాలపల్లి టిమ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆయా గ్రామాల్లో 8 కేసులు నమోదు చేసి, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు 50 లీటర్ల నాటుసారా స్వాధీన పరుచుకొని 2400 లీటర్ల చక్కర చక్కర పానకాంను ధ్వంసం చేశారు. నాటుసారాతో జరిగే నష్టం, అనర్థాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా నాటు సారా తయారు చేసినా, రవాణా చేసినా అమ్మిన



చట్ట రీత్యా చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఇన్స్పెక్టర్ కిష్టయ్య బాదావత్, ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ రాజ సమ్మయ్య, సబ్ - ఇన్స్పెక్టర్, ఏసీ ఎన్ఫోర్స్మెంట్ రజిత, హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, శ్రీకాంత్, కానిస్టేబుల్ వెంకట రాజు, కోటేశ్వర్, వీర స్వామి, విమల, రాజు, సునీల్, దయానాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడారంలో సీఎం పర్యటన

### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి ఆమె దర్శించుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించనున్న నేపథ్యంలో చేపట్టుతున్న పనులను ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ



చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 12 వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామన్నారు. పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



**మహబూబాబాద్, సెప్టెంబర్ 22(నినాదం):** సోమవారం జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నరసింహులపేట, నెల్లికుదురు మండలంలోని పలు గ్రామాలు సందర్శించి రైతులకు పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ సాగు చేయాలని మరియు మేలైన యాజమాన్య పద్ధతులను తెలిపారు. ప్రభుత్వం కల్పించే ఎకరానికి మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం మరియు అంతర పంటలకు యాభై వేలు రాయితీ పొంది ఆయిల్ పామ్ తోటలు నాటాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు అనిల్, అఖిల్, రంజిత్, రాజ్ కుమర్, హెచ్.ఈ.ఓ విజయపాల్ రెడ్డి జైన్ డీ.సి.ఓ, ప్రసాద్, రైతులు కె.సామి రెడ్డి, కె.చంద్ర రెడ్డి, బి.రమేశ్,యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, ప్రజా భద్రత... మా పోలీస్ బాధ్యత

**బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** రామ గుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతా ల్లో దుర్గా మాత అమ్మవార్ల ఏర్పాట్లు చేసిన ప్రాం తాలల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్ గ్రపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం మహిళా రక్షణ పోలీసుల బాధ్యత. పోలీసులు ప్రత్యేకంగా నిఘా, పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పిస్తాం అన్నారు. ముఖ్యంగా సాయంత్రం పూట బతుకమ్మలు ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ గా ఉంటూ వెంటనే స్పందించి సహాయం అందిస్తారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయంలో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.దుర్గామాత నవరాత్రి వేడుకలను రామగుండం కమిషనరేట్ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడం కోసం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని సీపీ అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలను పాటించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఏమైనా సమస్యలు గమనిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దన్నారు. పండగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీస్ అధికారులకు సహకరించండి. ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ నిఘా కొనసాగుతుందని, కమిషనర్ తెలిపారు.పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ ల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్‌స్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అన్నారు. అదేవిధంగా మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీపీ గారు సూచించారు.

## దేశ చరిత్రలో నూతన శకం

**-జి.ఎస్టీ స్లాబుల తగ్గింపు చారిత్రక నిర్ణయం**
**-తగ్గనున్న నిత్యవసర సరుకులు**
**-బీ.జె.పి జిల్లా ప్రధానకార్యదర్శి సదానందం**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 22(నినాదం):** దేశ చరిత్రలో నూతన శకానికి శ్రీకారం చుడుతూ వస్తు సేవా పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులను చేపడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు లాభంచేకూరనుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం తెలిపారు.జీఎస్టీ స్లాబుల తగ్గింపు స్వాగతిస్తూ సోమవారం జెండా కూడలిలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా సదానందం మాట్లా డుతూ, సోమవారం నుండి నూతన పన్నువిధానాలు అమల్లోకి వస్తాయని, ఆత్మనిర్భర్ భారతం దేశం ఎదగడంలో ఈ నిర్ణయం తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులు తక్కువ ధరలో పొందవచ్చునని తెలిపారు. అన్నివర్గాల ప్రజలకు ఈ తగ్గింపు విధానం ద్వారా ప్రయోజనం చేకూరుతుం దని సదానందం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోరం నర్సింగం, అక్కిపల్లి కార్తిక్‌కుమార్, శివగారి సతీష్,మారం మనోహర్, పెండ్యాల కరుణాకర్, మున్సాల సంతోష్,కాసనగొట్టు విజయ్, మంథెన కృష్ణ,చాతరాజు రమేష్,కుక్క వంశీ, బండ కరుణాకర్, తిరుపతి,సాగర్, విజయ్, అఖిల్, ప్రమోద్,సత్యం,మల్లారెడ్డి,అనుదీప్, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు

**-అభినందించిన ఐపిఎస్ అధినేతలు కృష్ణప్రియ, సంజీవ్‌కుమార్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 22(నినాదం):** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ కృష్ణప్రియతెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఐపీఎస్ అధినేతలు మా టేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్ విద్యార్థులను అ భినందిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ఇటీవల కరీంనగర్లో జరిగిన షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జి ల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలల ప్రతిభ కనబరి చిన విద్యార్థులు ఎస్ నిఖిల్, ఏ అద్వైత్, ఎం అక్షి త్, సాయి చరణ్, డి ప్రియదర్శిని, పి లికిత, జి గా యత్రి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపా రు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయి లు సత్యం, శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

**బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు**



**మంథని సెప్టెంబర్ 22 (నినాదం):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమ వారం ఘనంగా ప్రారంభమ య్యా యి. వివిధ ఆకృతుల్లో ఉన్న అమ్మ వారి విగ్రహాలను భారీ ర్యాలీతో ఆటపాటలతో మండపాల్లో ప్రతిష్టిం చారు. తొలి రోజు దుర్గామాత బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శన మిచ్చారు. ముత్తారం, మం థని, రామగిరి మండ లాల్లో దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో మండపాల్లో కొలువుదీరిన దుర్గామాత ను దర్శించుకుని దీవెనలు పొందారు. తొమ్మిది రోజులపాటు పలు రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనుంది .

## రోడ్డు నిర్మించారు...సైడ్ బర్ములు మరిచారు





**- ఆదమరిస్తే ప్రమాదం తప్పదు**

**వేములవాడ, సెప్టెంబర్ 22 (నినాదం) :** గ్రామాలకు వెళ్లేందుకు పక్కా రోడ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఆయా నిధుల ద్వారా రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ కాంట్రా క్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డు పక్కన సైడ్ బర్మ్ నిర్మిం చకపోవడంతో ఆ రోడ్డు వెంట వెళ్లాలంటేనే ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి ఇటీవల సిసి రోడ్డు నిర్మించారు. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సైడ్ బర్మ్ వేయకపో వడంతో ప్రయాణీకులు గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పక్కన కేవలం కంకర రాళ్లు, పెద్ద పెద్ద రాళ్లు వేసి వదిలిపెట్టారు. దానిపై మొరం పోసి చదును చేయాల్సిన కాంట్రాక్టర్ ఆ పని చేయకపోవడంతో రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతున్నాయి అని వాహనదారులు పేర్కొంటు న్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సైడ్ బర్మ్ లు వేసేలా చూడాలని కోరుతున్నారు.

## రాజన్న ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు

**- శైలపుత్రి అలంకారంలో అమ్మవారు**



**వేములవాడ, సెప్టెంబర్ 22 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో పుణ్యావచ నంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మ వారికి అభిషేకం, సతీసమేత పూజ, పరివార దేవతలకు అభిషేకాలు, గాయత్రి హవనం శాస్త్రో క్తంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు శైలపుత్రి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

**అమ్మవారి శోభాయాత్ర రద్దు...**

వేములవాడ రాజన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజన్న ఆలయంలో సోమవారం జరగాల్సిన హంసవాహనంపై శోభాయాత్ర కార్యక్రమం రద్దయినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వర్షం కారణంగా శోభాయాత్ర రద్దు చేసినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంలో మంత్రి విఫలం

**-బిఆర్ఎస్ నాయకులు**



**మంథని సెప్టెంబర్ 22 (నినాదం):** మంత్తారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంలో మంత్రి విఫలం అయ్యాడని బిఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు.సోమవారం మండలంలోని పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల అవకతవకల పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి ముత్తారం మండలం పోతారం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల అవకతవకల గురించి ఫిర్యాదు చేశారు.దీనిపై ఇంత వరకు ఎలాంటి రీ ఎంక్వైరీ చేయలేదని అన్నారు. 90 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కుటుంబాలు ఉంటున్న ఈ గ్రామంలో 70 ఇండ్లు ఎంపిక చేసి తుదకు ముగ్గురికే ప్రొసీడింగ్స్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. అర్హులైన వారికి కాకుండా అన్ని విధాల ఆర్థికపరంగా ఉన్న వారిని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి , మాజీ ఎంపీపీలు అత్త చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య ,మాజీ సింగిల్ విండో చైర్మన్ కేడీసీ బ్యాంక్ డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ,ముత్తారం మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నూనె కుమార్ , రాష్ట్ర దళిత కోఆర్డినేటర్ గద్దల శంకర్ ,తాజా మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయం

**-రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** రామగుండం పారిశ్రామిక ప్రాంత కళాకారులను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ప్రోత్సహించడం హర్షనీయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. ఈ మేరకు హైదరాబాదులో సోమవారం రవీంద్ర భారతి లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ భాష సదస్సు జాతీయ స్ఫూర్తి పురస్కారాలను కోరు కంటి చందర్ తెలంగాణ ఆశ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... తెలంగాణ భాష యావత్ ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్నటువంటి ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో మన తెలుగు వారికి ఉన్న గౌరవం ఏ దేశానికి లేదని అలాగే తెలుగు భాషను తెలంగాణ యాసను ప్రతి ఒక్కరు గౌరవిస్తారని ఆయన అన్నారు.అలాగే వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని మధు ధర్మారెడ్డి చేరదీసి వారికి పురస్కారాలు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ భాష కోసం వసుంధర విజ్ఞాన వికాస మండలి వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మన తెలుగు కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం అనేది గొప్ప కార్యక్రమమని అన్నారు. మా బొగ్గు గనుల ప్రాంతం నుండి నేడు రాజధాని నడి ఒడ్డున అవార్డులు ప్రధానం చేయడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు.


## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** రామ గుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈ రోజురామగుండం పోలీస్ కమిషనర్ పరిధి లోని పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ తో రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ వారియర్స్ సిబ్బందితో సమావేశం నిర్వ హించడం జరిగింది. టి జి సి ఎస్ బి హైదరా బాద్ వారు పంపించిన టీ షర్ట్ లను సైబర్ వారియర్స్‌కి అందజేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... సైబర్ వారియర్స్ గా పని చేస్తున్నటువంటి వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని మీమీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించాలి చైతన్య పరచాలని సూచించారు.సైబర్ వారియర్స్ కి అప్పగించిన బాధ్యత ని సక్రమంగా నిర్వహిస్తూ విధులలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఇన్వెస్టిగేషన్ నిర్వహించి సైబర్ బాధితులకి న్యాయం చేసే విధంగా కృషి చేయాలనీ సీపీ సూచించారు.రామగుండము కమిషనరేట్ పరిధి లో ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 134 సైబర్ కేసులలో 41,81,824/- రూపాయలు బాధితులకు డబ్బులు వారి సంబంధిత అకౌంట్ లకు రిఫండ్ కావడం జరిగింది. లోక్ అదాలత్ సంబంధించి అధిక కేసులు రిఫండ్ అయ్యేలా కృషి చేసిన ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్, సి సి పి ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సీసీ హరీష్, సైబర్ వారియర్స్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది హాజరు అయ్యారు.

## ఖనిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** వాడ, గల్లీ, సెంటర్లు తేడా లేకుండా డిజె సౌండ్లతో మోత మోగిన వేడుకలు ఒక్కేసి పువ్వేసి చందమామ... కోల్ బెల్ట్ ప్రాంతం తళుక్కుమందోయ్ చందమామ, రామ రామ ఉయ్యాలో.... రామగుండం మెరిసింది ఉయ్యాలో, బతుకమ్మ బతుకమ్మ కోల్.... బంగారు బతుకమ్మ కోల్ సాంప్రదాయ బతుకమ్మ పాటలను మహిళలు పాడగా చిన్నారులు, యువతులు పాటకు తగ్గట్టుగా కోలాటమాడారు,తగు స్టెప్పులు వేశారు. డీజే శబ్దాల మోతలో యువతులు ఆడి పాడి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి కుటుంబం బతుకమ్మ లను తీరకపోతే అందంగా అలంకరించి, వారు సైతం నూతన వస్త్రాలను ధరించి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఏ గల్లీ చూసిన, ఏ వాడ చూసిన, ఏ సెంటర్ చూసిన మధ్యలో బతుకమ్మలను ఉంచి వృత్తాకారంలో మహిళలు కోలాటాలు పట్టుకొని తిరుగుతూ, చప్పట్లు కొడుతూ ఎంగిలిపూల బతుకమ్మ మొదటి రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ పండుగ అంటేనే ప్రత్యేకం సత్తు పిండి. పల్లి, నువ్వులు, కొబ్బరి, పెసరు, బియ్యం ఇలా వివిధ రకాల చిరుధాన్యాలతో చేసిన సత్తుపిండిలను మహిళలు ఒకరికొకరు ఇచ్చుకొని ఆ లింగనం చేసుకుని అలాయి బలాయి తెలుపుకొని ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొందరు రాజకీయ నాయకులు తమ తమ డివిజన్లలో బతుకమ్మ వేడుకల కోసం ప్రాంగణాలను సిద్ధం చేసి మహిళల ఆనందంలో పాలు పంచుకున్నారు. ప్రతీ ఏటా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతుండడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తూ ఉండడం కొస మెరుపు.

## ఖనిలో సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమం



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామగుండం కార్పొరేషన్ పరిధిలో సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు నమో మారథాన్ యువభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, మరియు సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ లు మాట్లాడుతూ దేశంలో విద్యార్థి యువత సేవా భావం వైపు అడుగులు వేయాలని, తద్వారా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించే దిశగా విద్యార్థి యువత స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు.బిజెపి రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, ఉరుగొండ అపర్ణ, అయిత పవన్, దళిత మోర్చా నాయకులు మచ్చ విశ్వాస్, తడబోయిన నరసయ్య, చెన్నూరి రమేష్, అందే రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, బుంగ మహేష్, శివరామకృష్ణ, ఈర్ల శంకర్ ,కొత్త వడ్ల ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా విహెచ్ఆర్

**మూడు చక్రాలను పరిగెత్తిస్తున్న హృదయ స్పందన**
**పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**
**రామగుండం గడ్డపై హరీష్ రెడ్డి సమాజ సేవ**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** ఆటో వాలాకు అండగా నిలిచినది వ్యాళ్ల హరీష్ రెడ్డి (వీహెచ్ఆర్) ఫౌండేషన్. రామగుండం నియోజకవర్గం పరిధిలోని 43వ డివిజన్ ప్రాంతానికి చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ చిగురు మధు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు ఆ సంస్థ చైర్మన్ హరీష్ రెడ్డి. మూడు చక్రాలను పరిగెత్తిస్తున్న వీహెచ్ఆర్ హృదయ స్పందనకు పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు. ఆర్థిక సహాయం అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ. అమెరికాలో ఉన్నా , పుట్టిన ఊరులో ఉన్నా ప్రజలకు సేవ చేయడమే, ఆర్థిక చేయూత అందించడమే వి.హెచ్.ఆర్. ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం, ఉద్దేశం అని తెలిపారు. రికార్డితే గాని డొక్కాడని కుటుంబాలకు లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ ఆ కుటుంబాలకు సహకారం అందిస్తున్న విహెచ్ఆర్ సేవలను హరీష్ రెడ్డి మానవతా దృక్పథాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో జాహిద్ పాషా అలీ, రాము, సాయి, వంశీకృష్ణ, మహిపాల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రైతుల వినూత్న యాత్ర

**-ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్క రించుకుని దేశవ్యా ప్తంగా అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న సేవా ప క్వాడ్ అభియాన్లోలి భాగంగా, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లోని కుక్కల గూడూర్ గ్రామంలో అన్నదాత అభినందన యాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరి గింది. కార్యక్ర మానికి ముఖ్య అతి థిగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులతో కలిసి ఎడ్ల బండ్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ "రైతుని రాజుని చెయ్యడమే నరేంద్ర మోడీ లక్ష్యం అన్నారు. రైతుల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు నరేంద్ర మోడీ అన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి ?6,000 రూపాయలు అందిస్తోంది అన్నారు. పంటలు నష్టపోతే ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోంది అన్నారు. చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రధాన్ మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన ద్వారా వృద్ధాప్యంలో నెలకు ?3,000 పెన్షన్ అందేలా చేస్తోందిఅన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు, సోయిల్ హెల్త్ కార్డు ద్వారా భూమి గుణాత్మకత వివరాలు, ఆన్‌లైన్ మార్కెట్ సదు పాయం వంటి అనేక పథకాలు అందిచడం జరుగుతుంది అని వివరించారు.ఈ సందర్భంగా రైతు లు కూడా కేంద్ర ప్రభుత్వం అంది స్తున్న పథకాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఈరోజు ఎడ్ల బండ్ల తో గ్రామంలో ర్యాలీ నిర్వహిం డం జరిగిందన్నారు. దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన నరేంద్ర మోడీ కి కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా అభినందనలు తెలిపా రు.కుక్కల గూడూరు మాజీ ఎంపిటి సి బొడ్డు రాయమల్లు నాయకులు గోపు రామ న్న , కొమురె లక్ష్మణ్ .,కంకటి శ్రీని వాస్, జెట్ పట్ తిరుపతి, గండికోట కుమార్,రావుల చిన్నయ్య, పూసల శంకరయ్య, మబ్బు సాయి,జలంధర్ ,రైతులు మేడం మల్లేష్,శంకరయ్య, తిరు పతి, చొక్కాయ ,రాజయ్య, తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాగండ్లను సత్కరించిన కాలనీవాసులు

**-డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీకి ఆత్మీయ సన్మానం**



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** ఇటీవల డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిజెఎఫ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన డాక్టర్ నాగండ్ల రవికుమార్ ను గోదావరిఖని పద్మావతి కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...... అతి తక్కువ కాలంలోనే జర్నలిస్టుగా, ఒక జర్నలిస్టు యూనియన్ కు సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమని ప్రశంసించారు. రాబోవు రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్తా కథనాలు బహిర్గతం చేయాలి అని పలువురు కోరారు. ప్రభుత్వ యంత్రాంగా నికి ప్రజలకు మధ్య వారిదిగా నిలుస్తూ గొప్ప పేరు సాధించాలని ఆశించారు. ఈ సత్కార కార్యక్రమంలో కాలనీవాసులు మురలీధర్ రావు, శ్రీనివాస్, సతీష్, లక్ష్మీనరసయ్య, శ్రీకాంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 22(నినాదం):** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే తె లంగాణ బతుకమ్మకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా బ తుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుక మ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని ఇరు గుపొరుగు వారితో కలిసి నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఆనందం గా గడుపుతారని అన్నారు. అలాగే ముందస్తు ద ర్శనం వేడుకలను జమ్మి పూజతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకు ఆల్ఫోర్స్ లో ఘనంగా నిర్వహిస్తామన్నా రు. అనంతరం పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి బతుకమ్మ ఆటను మహిళలు, పిల్లలు పాల్గొ ని సంతోషంగా గడిపారు వారితోపాటు అధినేత నరేందర్ రెడ్డి బతుకమ్మ వేడుకలో పాల్గొని వారిని ఉత్సాహ ప రిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,విద్యార్థినీ, విద్యార్థులు పా ల్గొన్నారు.



## రైతును రాజును చేసే పంట
# ఆయిల్ పామ్ సాగు

**మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుంది.. ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట(నంగునూర్) నినాదం:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీ ట్రయిల్ రన్ విజయవంతం అయిన నేపథ్యంలో సోమవారం ఫ్యాక్టరీని సందర్శించారు మాజీ మంత్రి హరీష్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేటలో ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అనేది ఒక భాగోద్వేగం అన్నారు విత్తనం నాటింది బిఆర్ఎస్ కానీ ఆ పండ్లను తినడానికి బయలుదేరింది కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు.రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు వస్తుందన్నారు.గాలిలో తేమశాతం లేదని 2018లో పామాయిల్ సాగు జరగదని తేల్చి చెప్పిన కేంద్రం.2021లో ఇదే ప్రాంతం గాలిలో తేమశాతం పెరిగి పామాయిల్ సాగుకు అనువైన ప్రాంతం అని చెప్పింది అన్నారు రేవంత్ రెడ్డి రిబ్బన్ కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరిండు అన్నారు ఒకనాడు కరువు ప్రాంతం నేడు పామాయిల్ సాగుబడికి అనుకూలంగా మారిందన్నారు మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది. ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, నాయకులు కూతురు రాజారెడ్డి కోల రమేష్ గౌడ్ దువ్వల మల్లయ్య శనిగరం బాబు ఎండి అజిత్ నాయిని రవీందర్ రెడ్డి నార్లపురం శ్రీనివాస్ అనగోని పరశు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

**కబ్జాదారులను అదుపులోకి తీసుకొని ఆస్తులు జప్తు చేయాలి**

**మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం)**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేంద్ర నగర్, కైసర్ నగర్, బాలయ్య నగర్ ప్రాంతాలలో ఆదివారం హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించి నిరుపేదల బతుకులను రోడ్డు పాలు చేశారని తెలుసుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారం ఆ ప్రాంతాన్ని బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి వారికి అండగా నిలుస్తామని పార్లమెంట్ సభ్యులు భరోసా ఇచ్చారు. కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత పనులు చేస్తుందని మండిపడ్డారు. కబ్జాదారులు రెవెన్యూ అధికారుల ప్రోత్సాహంతోనే కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని పేదలకు అంటగట్టడంతో ఈరోజు ఈ నిరుపేదలు రోడ్డున పడడానికి కారణం అన్నారు. కబ్జాలో మొదట్లోనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేటివి, ఈ నిరుపేదలు రోడ్డున పడే దుస్థితి ఉండేది కాదు అని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో భారీ స్థాయిలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురైతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం, ఈ ప్రాంతంలో కబ్జాలు చేపట్టి అక్రమ నిర్మాణాలు ఏం లేదురా బడిగా సాగుతుంటే రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆనాడు కళ్ళు మూసుకున్నారా, ఇన్ని రూములు కట్టే దాకా ఎలా ఊరుకున్నారు ఇది నిజంగా ప్రభుత్వ స్థలమే అయ్యుంటే ఇన్ని రూములు కట్టే వరకు రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారని ప్రశ్నించారు. ఎమ్మార్వో కార్యాలయానికి ఒక కిలోమీటర్ దూరంలో నిక్కచ్చిగా కబ్జాలు జరిపి ఉంటే రెవెన్యూ అధికారులకు ఆనాడు కనిపించలేదా, లేక ఈ కబ్జాలను రెవెన్యూ అధికారులే కబ్జాదారులతో కలిసి ప్రోత్సహించారా? అధికారుల తీరును తప్పు పెట్టారు . పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దీనికి సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, కబ్జాదారులను వెంటనే అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి గారు ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ , మాజీ కౌన్సిలర్ రాజారెడ్డి , శివాజీ రాజు , జిల్లా ఉపాధ్యక్షులు గారిగే శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ , దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు దుండిగల్ మున్సిపాలిటీ నాయకులు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎంఎస్ వాసు, రాష్ట్రం మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ ,కుత్బుల్లాపూర్ అసెంబ్లీ మహిళా మోర్చా కన్వీనర్ నాగమణి , జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి బలరాం, కంది శ్రీరాములు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు విజేందర్, జిల్లా ఓబీసీ నాయకులు మురళీకృష్ణ , డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్ , మరియు సీనియర్ నాయకులు శ్రీనివాస్ పటేల్ , బండారి శ్రీధర్, లక్ష్మణ్ , శారద, గడ్డమీది భరత్ కుమార్,రాజు వీరాచారి,మంజునాథ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఉత్సవాల నిర్వహణపై
# కలెక్టర్ సమీక్ష

నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 22 (నినాదం): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు కొన్ని శాఖల ద్వారా జిల్లా కేంద్రం లోని ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈనెల 23న బుద్ధవనంలో ప్రత్యేకంగా బతుకమ్మ ఉత్సవాలను, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిసిహెచ్ ఎస్, యువజన సర్వీసులు, కార్మిక శాఖ, మెప్మా శాఖలు ఎన్ జి కళాశాల మైదానం లో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని, 24న వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, హ్యాండ్లూమ్స్, పశుసంవర్ధక శాఖలు, 25న మున్సిపల్, ట్రాన్స్కో, ఫిషరీస్ ,సంక్షేమ శాఖలు ఆధ్వర్యంలో నిర్వహించాలని, 26 న డిఆర్డిఏ ,డిపిఓ ,సిపిఓ, ఆర్టీసీ, మెప్మా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు .ఈ నెల 27న అటవీ శాఖ, పోలీసు ,ఎక్సైజ్, ఫైర్ ఆర్టీవో, మెప్మా శాఖలు నిర్వహించాలని, 28న రెవెన్యూ, దేవాదాయ, సహకార, పౌరసరఫరాల , టీఎన్జీవో ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలన్నారు .29న జిల్లా విద్యాశాఖ, అన్ని ఇంజనీరింగ్ శాఖలు, మెప్మాతో కలిసి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 30న బార్ అసోసియేషన్ రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్, నంది కొండ మున్సిపల్ కమిషనర్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్, పెద్దఊర తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.





# ఆపద్బాంధవుడు నిమ్మల అస్తమయం

**బ్రెయిన్ స్ట్రోక్‌తో అకాల మరణం**

**సినీ హీరో సుమన్‌తో "ది కాప్" చిత్రం నిర్మాణం**

**శోకసంద్రంలో సతీష్ కుటుంబ సభ్యులు**

**జమ్మికుంట, సెప్టెంబర్ 22 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని విజయసాయి హాస్పిటల్‌లో పీఆర్వోగా పని చేస్తున్న నిమ్మల సతీష్ వృత్తినే దైవంగా భావించి అనేకమైన కార్యక్రమాలు చేయడంతో పాటు ఆపదలో ఉన్న వారికి "నేనున్నానంటూ" సహాయ మందించే దయా హృదయుడు. అమ్మ ఆర్ట్ ప్రొటెక్షన్ ద్వారా సుమన్ హీరోగా "ది కాప్" అనే సినిమాకు నిర్మాతగా కొద్ది మాసాల క్రితం జమ్మికుంటలో షూటింగ్స్ నిర్వహించారు. ఈ తరుణంలోనే తెలంగాణ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలుసుకొని తమ తీయబోతున్న సినిమాలు గురించి తెలిపి.. ఆయన ప్రశంసలు కూడా పొందారు. వృత్తిరీత్యా పిఆర్ఓగా పనిచేస్తున్న నిమ్మల సతీష్ గత మూడు రోజుల క్రితం బెయిన్స్



మరికొద్ది రోజుల్లో సినిమా విడుదలకు ఏర్పాట్లు...

స్ట్రోక్ రావడంతో హనుమకొండ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నిమ్మల సతీష్ అభిమానులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు.

మరి కోద్ది రోజుల్లో సతీష్ నిర్మించిన చిత్రం ది కాప్ సినిమా విడుదల కాబోతున్న తరుణంలో ఆయన మృతి చెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో సతీష్‌తో అనుబంధమున్న కాజీపేట ఏసీ పి ప్రశాంత్ రెడ్డి సతీష్ మృతదేహానికి ఘన నివాళులు అర్పించడంతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్నతనములోనే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆలోచనతో ముందుకు వెళుతున్న తరుణంలోనే ఈ ఘటన జరగడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడు సతీష్ కు భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. నిమ్మల సతీష్ మృతి పట్ల డాక్టర్ సురంజన్ లావణ్య తో పాటు ఆర్ఎంపీ సిబ్బంది, పి ఆర్ ఓ లు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



జనసంద్రంగా సతీష్ అంతిమయాత్ర...

నిమ్మల సతీష్ మృతి విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు కుటుంబ సభ్యులు సన్నిహితులు భారీ ఎత్తున తరలివచ్చి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. కడసారి చూపు కోసం వైకుంఠ రథం వెంట జనం తరలి వెళ్లారు. సినిమా రంగంలో ఇప్పుడిప్పుడే వెతుకుతున్న యువ నిర్మాత సతీష్ ఆకస్మిక మృతి పట్ల పట్టణ ప్రజలు విచారం వ్యక్తం చేశారు.

NINADAM CINEMA

# దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

## కొత్తలోక హీరోయిన్ కళ్యాణి



మలయాళీ బ్యూటీ అయినప్పటికి కళ్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు-వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నైలో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# వెంకీ, త్రివిక్రమ్ కాంబోలో మూవీ

**అక్టోబర్‌లో రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్**



వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్.. టాలీవుడ్‌లో ఈ కాంబినేషన్‌కు ఉన్న క్రేజే వేరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైలాగ్స్ అందించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు ఆల్‌టైమ్ ఎవర్‌గ్రీన్ సూపర్ హిట్ సినిమాల జాబితాలో ఉంటాయి. ఇక ఈ ఇద్దరూ కలిసి కొత్త సినిమాకు ఫుల్ -టైం పనిచేయబోతున్నారని తెలిసిందే. వెంకీ 77 వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రాండ్‌గా లాంచ్ అయింది. కాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. తాజా కథనాల ప్రకారం వెంకీ 77 అక్టోబర్ మొదటి వారంలో సెట్స్‌పైకి వెళ్లనుంది. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ కొనసాగనుందట. అంతేకాదు కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేయనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు వస్తున్నా..ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది.

## మీ ప్రేమాభిమానాలే
# ఇంతవాడిని చేశాయి

**47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్**



తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.

# ఓజీ ట్రైలర్ విడుదల

**కత్తితో కనిపించిన పవన్**



పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787